1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 132 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 26 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 132 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 26 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-





## ఆస్తి పన్ను బకాయి ఉన్న వారికి
# ప్రభుత్వం గుడ్ న్యూస్

- వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ ప్రకటించిన మున్సిపల్ శాఖ
- ప్రజల నుంచి వినతులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటన
- కోట్లాది రూపాయల బకాయిలు వసూలు అవుతాయని భావిస్తున్న ప్రభుత్వం

**అమరావతి**

ఆస్తి పన్ను బకాయి ఉన్న వారికి ఏపీలోని కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పన్ను బకాయిదారులకు రాయితీ ప్రకటిస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెలాఖరులోగా పన్ను చెల్లించేవారికి వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ ప్రకటిస్తూ జీవో విడుదల చేసింది. ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో వినతులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఈ నిర్ణయంతో కోట్లాది రూపాయల బకాయిలు వసూలు అవుతాయని ప్రభుత్వం భావిస్తోం ది. ప్రభుత్వ నిర్ణయంతో పన్ను బకాయి పడ్డవారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కలెక్టర్ల పనితీరు నిరంతరం సమీక్షిస్తాం

- ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి
- 16,347 టీచర్ పోస్టుల భర్తీకి ఏప్రిల్‌లో నోటిఫికేషన్
- జిల్లాల కలెక్టర్ల తొలిరోజు సమావేశంలో సీఎం చంద్రబాబు




**అమరావతి**

ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లదేనని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మొదటిరోజు కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ. ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుంది, మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వతంగా చూపిస్తాయని కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు. పౌరులకు అందించే 22 సేవల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి. ఏప్రిల్ మొదటి వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బంధీగా మెగా డీఎస్సీ నిర్వహించాలి. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే దస్త్రంపైనే మొదటి సంతకం చేశాం. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. అధికారంలోకి వచ్చిన - మిగతా3లో

## వివేకా హత్య కేసును అవినాశ్ రెడ్డి
# తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు



- అవినాష్ కుట్రను బయటపెట్టిన ఏపీ సర్కార్
- సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం అఫిడవిట్
- రాంసింగ్, సునీత, ఆమె భర్తను ఇరికించే ప్రయత్నం చేశారన్న ఏపీ ప్రభుత్వం
- తనను అవినాశ్ బెదిరించారని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రాజు అంగీకరించారని వెల్లడి
- రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె.రాజేశ్వరరెడ్డి, ఏఎస్ఐజీ రామకృష్ణారెడ్డి కేసు మొత్తాన్ని నడిపించారన్న ప్రభుత్వం

**న్యూఢిల్లీ**

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేశారని ఏపీ ప్రభుత్వం తెలిపింది. దీనిపై సుప్రీం కోర్టులో అదనపు అఫిడవిట్‌ను దాఖలు చేసింది. ఎంపీ అవినాష్ రెడ్డి మార్గదర్శకత్వంలోనే సీబీఐ అధికారి రాంసింగ్, సునీత, నర్రెడ్డిలపై కేసు నమోదు చేశారని అందులో పేర్కొంది. వైఎస్ వివేకా హత్య కేసును ఉద్దేశపూర్వకంగా తారుమారు చేసేందుకు కుట్ర జరిగిందని ఏపీ సర్కార్ వివరించింది. సుప్రీంలో దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం ఆశ్చర్యకరమైన విషయాలను వెల్లడించింది. రాంసింగ్, సునీత, నర్రెడ్డిలపై వివేకా పీఏ కృష్ణారెడ్డి దాఖలు చేసిన కేసులో అదనపు డాక్యుమెంట్లను - మిగతా3లో



## కూటమి పాలనలో
# రైతుల గోడు అరణ్యరోదన

- గిట్టుబాటు రేటు దక్కక అల్లాడుతున్న రైతాంగం
- తెలుగుదేశం ఎప్పుడు అధికారంలో ఉన్నా ఇదే పరిస్థితి
- మీడియా సమావేశంలో బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం**

రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే కూటమి సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు - మిగతా3లో



## జస్టిస్ వర్మ అంశంపై రాజ్యసభ ఛైర్మన్ అఖిలపక్ష సమావేశం

- జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టల వ్యవహారంపై కార్యాచరణను నిర్ణయించేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు
- సభా నాయకుడు జేపీ నడ్డా, ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సైతం హాజరు
- ఇది కచ్చితంగా చాలా తీవ్రమైన అంశం
- జస్టిస్ వర్మ వ్యవహారంపై ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీ సీజేఐ ఇప్పటికే ఏర్పాటు



## ప్రజాప్రతినిధులు లేని
# పాలన ఇంకెన్నాళ్లు?

- మూడేళ్ల క్రితమే ముగిసిన బీఎంసీ కార్పొరేటర్ల పదవీకాలం
- పలుమార్లు ఎన్నికల వాయిదా... కమిషనర్ల ఆధ్వర్యంలోనే కార్యకలాపాలు
- ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ప్రతిపక్షాల మండిపాటు
- ఇంకెన్ని రోజులు ఎన్నికలు వాయిదా వేస్తారంటూ ఆగ్రహం

# వచ్చే నెలలోనే మెగా డీఎస్సీ




- మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన
- ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ
- పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు
- వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదు
- అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుడ్‌న్యూస్ చెప్పారు. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. మంగళవారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం మాట్లాడుతూ.. డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. వచ్చే నెల (ఏప్రిల్) మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. చంద్రబాబు ఇంకా - మిగతా3లో



## ఒకే దేశం-ఒకే ఎన్నిక.. జేపీసీ గడువు పొడిగింపు!

- పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం
- కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది.
- రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం
- ఈ కమిటీలో లోక్‌సభ 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు.

# కూటమి పాలనలో రైతుల గోడు అరణ్యరోదన

-మొదటిపేజీ తరువాయి

వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతాంగాన్ని తక్షణం ఆదుకోవాలని, లేనిపక్షంగా వైయస్ఆర్‌సీపీ నుంచి రైతు పోరును ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడినా రైతులకు కడగండ్లు తప్పడం లేదు. కరువు, లేదంటే అతివష్టి, గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి పరిణామాలను రైతులు చవిచూస్తున్నారు. దీనికి తగట్టుగా మొదటి నుంచి చంద్రబాబుకు వ్యవసాయం అంటే చిన్నచూపు, వ్యవసాయం దండుగ అన్న భావనే ఉంది. దానికి అద్దం పట్టేలా తాజాగా రాష్ట్రంలో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. మిర్చి రైతులు గిట్టుబాటు ధర లేక ధర్నాలు చేస్తున్నారు. కొనేవారు లేక మిర్చి యార్డుల్లో లక్షల బస్తాల మిర్చి నిల్వలు పెరుకుపోతున్నాయి. ఇటీవల వైయస్ జగన్ గుంటూరు మిర్చి మార్కెట్‌ను సందర్శించి, వారికి అండగా మాట్లాడారు. వెంటనే సీఎం చంద్రబాబు ఢిల్లీకి వెళ్లి కేంద్రం ద్వారా కొనుగోళ్ళు చేయిస్తానని ప్రకటించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం తరుపున ఒక్క బస్తా అయినా కొనుగోలు చేశారా? కూటమి ప్రభుత్వ నిర్వాకంకు విసిగిపోయిన మిర్చి రైతులు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు చేస్తున్నా ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదు. రాయలసీమలో ఈదురుగాలులతో అరటిపంట దెబ్బతిన్నది. పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కరోనా సమయంలోనూ అరటి పంటకు రేటు లేకపోతే సీఎంగా వైయస్ జగన్ గారు ప్రభుత్వం తరుపున అరటిని పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలకు పంపి మార్కెట్ కల్పించారు. కానీ చంద్రబాబుకు మాత్రం అరటి రైతుల గోడు కనిపించడం లేదు. వారిని ఆదుకోవాలనే కనీస ఆలోచనే లేదు.



ఉత్తరాంధ్రలో చెరకు రైతులు రేటు లేక చివరికి తమ పంటను తామే తగలబెట్టుకుంటుంటే, కూటమి ప్రభుత్వం నిద్రపోతోంది. రైతు కన్నీరు, కష్టాలను పట్టించుకునే తీరిక లేదు. ఉత్తరాంధ్రలోని చోడవరం షుగర్ ఫ్యాక్టరీ ఇప్పటికే 89,000 టన్నులు చెరకు క్రష్ చేసినా ఒక్క రూపాయి కూడా రైతులకు చెల్లింపులు చేయలేదు. పాత బకాయిలు కూడా అలాగే ఉన్నాయి. రైతులకు కోట్లాధి రూపాయల బకాయిలు పడింది. చెరకు రైతుల పట్ల తక్షణం స్పందించాల్సిన ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోంది. అలాగే టమాట, పొగాకు రైతులు కూడా రేటు లేక నష్టపోతున్నారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో రూ.మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం. మార్కెట్ ఇంట్రవెన్షన్‌తో మద్దతు ధరకు కొనుగోళ్ళు చేశాం. ప్రకతి వైపరీత్యాల సమయంలో రైతులకు అండగా నిలబడ్డాం. ఇటువంటి ఏ ఒక్క చర్య కూడా కూటమి ప్రభుత్వం నుంచి కనిపిచడం లేదు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ పాల్గొన్నారు

# వివేకా హత్య కేసును అవినాశ్ రెడ్డి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు

-మొదటిపేజీ తరువాయి

సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌లో ఆశ్చర్యకరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. సునీతా, నర్రెడ్డి రాజశేఖరరెడ్డిలను కూడా కుట్రకోణంలో భాగంగా ఈ కేసులో ఇరికించాలని చూశారని పేర్కొంది. రాంసింగ్‌పై కేసు పెట్టినప్పుడు ఉన్న ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జి.రాజు ప్రొఫెషనల్‌గా కేసును విచారించలేదని తెలిపింది. తనను అవినాష్ రెడ్డి బెదిరించినట్లు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జి. రాజు అంగీకరించినట్లు పిటీషన్‌లో ఏపీ ప్రభుత్వం చెప్పింది. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె. రాజేశ్వరరెడ్డి, ఏఎస్ఐజి. రామకృష్ణారెడ్డిలే ప్రధాన పాత్రదారులని.. వారిద్దరే ఈ కేసు మొత్తాన్ని నడిపించారని సర్కార్ తెలిపింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయడం, సాక్ష్యులను విచారించినట్లు దొంగ వాంగ్మూలాలు పుట్టించడం, చార్జిషీటు దాఖలు చేయడం ... ఇలా ప్రతి ఒక్కటీ రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె. రాజేశ్వరరెడ్డి, ఏ ఎస్ ఐ జి. రామకృష్ణారెడ్డిలే చేశారని పిటిషన్‌లో తెలిపింది. ఎంవీ కృష్ణారెడ్డి చెప్పిన వాటిల్లో ఏ ఒక్కదానికీ సరైన ఆధారాలను చూపలేకపోయారని.. అసలు ఎంవీ కృష్ణారెడ్డిని రాంసింగ్ ఎప్పుడూ విచారించలేదని చెప్పింది. తనను రాంసింగ్ హింసించి, థర్డ్ డిగ్రీ ఉపయోగించి వైఎస్ అవినాష్, ఆయన కుటుంబసభ్యులకు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్ తీసుకున్నారని ఎంవీ కృష్ణారెడ్డి చెప్పిన వాటిల్లో ఏ ఒక్కటీ నిజం లేదని వెల్లడించింది. సాక్ష్యులను విచారించకుండానే విచారించినట్లు



చార్జిషీటును తయారు చేశారని తెలిపింది. ఏఎస్ఐజి రామకృష్ణారెడ్డి నివాసంలోనే తతంగం అంతా పూర్తి చేశారని.. కేవలం 12 రోజుల్లోనే కట్టు కథలన్నీ అల్లి రాంసింగ్, సునీత, నర్రెడ్డి పైన కేసు నమోదు చేశారని పిటిషన్‌లో తెలిపింది.

తన ఫిర్యాదుకు మద్దతునిచ్చే ఏ ఒక్క ఆధారాన్నీ ఎంవీ కృష్ణారెడ్డి సమర్పించలేకపోయారని పేర్కొంది. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జి. రాజు అసలు ఎక్కడికీ వెళ్లకుండానే రిపోర్డు తయారు చేశారని.. అదంతా ఈ ఇద్దరు పోలీసు అధికారులు రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె. రాజేశ్వరరెడ్డి, జి.రామకృష్ణారెడ్డిలే చూసుకున్నారని చెప్పింది. సాక్ష్యులు చాలా మంది తాము అసలు స్టేట్‌మెంట్ ఇవ్వలేదని విచారణలో తెలిపారని వెల్లడించింది. కేసు డైరీలోని పత్రాలపై సంతకం చేయడానికి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ జి.రాజు నిరాకరించినప్పుడు ఆయనను ఏఎస్ ఐ రామకృష్ణారెడ్డి, రిటైర్డ్ అదనపు ఎస్పీ రాజేశ్వరరెడ్డిలు అప్పటి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఇంటికి తీసుకెళ్లారని.. అక్కడ అవినాష్ రెడ్డి తమ సూచనలు పాటించకపోతే తీవ్ర పరిణామలు ఉంటాయని ఐవో జి. రాజును బెదిరించినట్లు పేర్కొంది. రిటైర్డ్ పోలీసు అధికారులతో కుమ్మక్కై అవినాష్ రెడ్డి ఆయనను ఆయన సహచరులను వివేకా హత్య కేసు నుంచి విముక్తి పొందేందుకు పన్నిన కుట్ర అని స్పష్టంగా అర్థం అవుతుందని అదనపు అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం పేర్కొంది.

ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌లో ఈ కేసు డిటైల్స్‌ను నమోదు చేయకూడదని కూడా రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె. రాజేశ్వరరెడ్డి, ఏఎస్ఐజి. రామకృష్ణారెడ్డిలు బెదిరించినట్లు జి. రాజు అంగీకరించారు. 15.12.2023, 17.12.2023న వెంకట కృష్ణారెడ్డిని ఇనస్పెక్టర్ జి.రాజు విచారించనే లేదని... అసలు వెంకట కృష్ణా రెడ్డి పోలీసు స్టేషన్‌కే రాలేదని... సీసీ టీవిలో చాలా స్పష్టంగా తెలుస్తోందని ప్రభుత్వం వెల్లడించింది. వివేకా పీఏ వెంకట కృష్ణారెడ్డిని రాంసింగ్ విచారించలేదనడానికి సీసీటీవీ ఫుటేజ్‌లతో పాటు పలు సాక్ష్యాలను ఏపీ ప్రభుత్వం బయటపెట్టింది. వెంకట కృష్ణారెడ్డి చెప్పినవన్నీ కట్టుకథలేనని కొత్త ఐవో బి.మురళి స్పష్టం చేశారు.

# ఆ ఊరికి ఏమైంది...

# గ్రామంలో ప్రతి ఇంటిలో క్యాన్సర్ పేషంట్

**కాకినాడ :** ఒకరికి కాదు.. ఇద్దరికి కాదు.. ఏకంగా గ్రామంలో సుమారు 200 మందికి పైబడే కేన్సర్ వ్యాధి లక్షణాలు నిర్ధారణ అవ్వడం కలవరానికి గురిచేస్తోంది.. వైద్యపరీక్షల ద్వారా 23 మందికి కేన్సర్‌ను గుర్తించిన అధికారులు గ్రామంలో ఉన్న పరిస్థితిని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతితోపాటు ఉన్నతాధికారులకు వివరించారు.. ఇంకా గ్రామంలో ఎంతమందికి క్యాన్సర్ ఉందో తెలుసుకునే ప్రయత్నంలో నిమగ్నమైన అధికారులు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు.. ప్రాధమికంగా గ్రామంలో చాలా మంది చిన్నారుల్లో కూడా కాలేయ సంబందిత వ్యాధులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది.. ఇదిలా ఉంటే బలభద్రపురంలో క్యాన్సర్ కోరల్లో ప్రజలు చిక్కుకుంటున్న పరిస్థితిపై అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో కూడా ప్రస్తావించడంతో దీనిపై ప్రభుత్వ, అధికార యంత్రాంగం కూడా ప్రత్యేక దృష్టిసారించిన పరిస్థితి కనిపించింది.. బలభద్రపురం గ్రామంలో క్యాన్సర్ కోరలు చాస్తోందన్న వార్త గ్రామంలో తీవ్ర భయాందోళనలు నెలకొంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. తమ ఒంట్లో ఏ క్యాన్సర్ రాకాసి ఉందోనన్న అనుమానాలు ఆ గ్రామస్తుల మాటల్లో కనిపిస్తున్నాయి.. ఎందుకంటే ఈగ్రామంలోనే ఇప్పటికే 23 మంది క్యాన్సర్ బారిన పడడం గమనార్హం. ఇంకా సుమారు 200 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు సమాచారం. అయితే అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించకపోయినప్పటికీ తూర్పు గోదావరి జిల్లా వైద్యశాఖ, కాకినాడ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందాలు సారథ్యంలో గ్రామంలో 32 బృందాలుగా సర్వే చేస్తున్నారు.. అయితే ఇప్పటికే గ్రామంలో 23 మంది క్యాన్సర్ చికిత్సలో ఉండగా మరికొంత మందికి ఈ వ్యాధి ఉందన్న సమాచారంతో గ్రామంలో తీవ్ర భయాందోళన పరిస్థితి నెలకొంది.. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గ పరిధిలోకి వచ్చే భలభద్రపురం గ్రామంలోనే గ్రాసిమ్ కెమికల్ ఇండస్ట్రీతో పాటు ఇతర పరిశ్రమలున్నాయి.. వీటినుంచి వెలువడే కాలుష్య వల్లనే గ్రామంలో ఈ భయంకర పరిస్థితులు నెలకొన్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. పరిశ్రమల నుంచి




వెలువడే వ్యర్థాలు భూగర్భంలో డంపింగ్ చేయడం వల్ల భూగర్భజలాలు కాలుష్యకాసారాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. బలభద్రపురం గ్రామంలో సుమారు 10 వేల మంది జనాభా ఉండగా ఎవ్వరిని కదిపినా క్యాన్సర్ కలవరం స్పష్టంగా కనిపిస్తోంది.. ఏప్రిల్ 2022లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలభద్రపురం శివారు ప్రాంతంలో గ్రాసిమ్ ఇండస్ట్రీను ప్రారంభించారు.. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బలభద్రపురంలో క్యాన్సర్ కోరలు చాస్తోందని తన ప్రసంగంలో ప్రస్తావించారు. దీనిపై వైద్యఆరోగ్యశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేకపోతే ఇప్పటికే గ్రామంలో చాలా మంది క్యాన్సర్ బారిన పడ్డారని, మరింత మందికి ఈ వ్యాధి ఉండే అవకాశం లేకపోలేదని, గ్రామంలో తక్షణ చర్యలు చేపట్టి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు క్యాన్సర్ కారకాలను గుర్తించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు వైద్యఆరోగ్యశాఖ మంత్రికి విన్నవించారు..

### చర్యలకు ఉపక్రమించిన ఆరోగ్యశాఖ

తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల కలకలంపై రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. బలభద్రపురంలో అత్యధిక క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని అనపర్తి ఎమ్మెల్యే అసెంబ్లీలో పేర్కొన్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దీంతో వెంటనే 31 మెడికల్ టీమ్ లను అక్కడికి పంపామన్నారు.నాన్ కమ్యూనకబుల్ 3.0 సర్వేలో భాగంగా నాన్ కమ్యూనకబుల్ డిసిజ్ క్యాన్సర్ స్క్రీనింగ్ మొదలు పెట్టామని వెల్లడించారు. ఇప్పటివరకు కోటి 93 లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించగా వీరిలో లక్ష 45వేల 649 మంది వేర్వేరు క్యాన్సర్లతో భాదపడుతున్న అనుమానిత కేసులు వచ్చాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు."బలభద్రపురానికి సంబంధించి 10800 మంది జనాభాలో 3500 ఇళ్లు ఉన్నాయి. వీరిలో 2803 ఇళ్ల వద్దకు వెళ్లి 8830 మందికి పరీక్షలు చేయగా 38 కేసులు బయటపడ్డాయి. దీనిలో గతంలో క్యాన్సర్ ఉన్న కేసులు ఉన్నాయి. భారత్ లో 14 లక్షల 13 వేల కొత్త కేసులు వచ్చాయి. లక్ష జనాభాకు 367 మంది అంటే 10 వేలు జనాభా ఉన్న బలభద్రపురంలో 32 కేసులు ఉన్నాయి.అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాం. ఆయన అసెంబ్లీలో మాట్లాడటంతో మీడియాలో హైలెట్ అయ్యి అందరికీ తెలిసింది. అనపర్తి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుంటే లక్షా 19వేల మందికి స్క్రీనింగ్ చేయగా 736 సస్పెక్టెడ్ కేసులు వచ్చాయి. క్యాన్సర్ ట్రీట్ మెంట్ ను 2022-25 మధ్య ఎన్టీఆర్ వైద్య సేవ కింద లక్ష 13 వేల 363 మందికి చికిత్స చేశారు. బలభద్రపురంలో క్యాన్సర్ అనుమానిత కేసులు అసాధారణంగా పెరగలేదు. స్క్రీనింగ్ ట్రైన్డ్ సీహెచ్ సెంటర్లలో ఉండే వారు చేస్తారు. ఆశా వర్కర్లు కాదు" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

**కృష్ణబాబు- ప్రిన్సిపల్ సెక్రటరీ, వైద్యారోగ్య శాఖ**

క్యాన్సర్ ను కన్ ఫామ్ చేయడానికి చేసే పరీక్ష బయాప్సీ మాత్రమే. మిగిలిన పరీక్షలన్నీ రూలౌట్ చేయడానికే. కేజీహెచ్, గుంటూరు, కర్నూలులో క్యాన్సర్ ట్రీట్ మెంట్ సౌకర్యాలు ఉన్నాయి. తొలి స్టేజ్ లో డయాగ్నోజ్ చేస్తే లైఫ్ స్పాన్ ను పెంచుకోవచ్చు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు కూడా ఓ టీంను బలభద్రపురం పంపారు. పర్యావరణ అంశాలు క్యాన్సర్ కు కారణం అంటే లంగ్స్, స్కిన్ ఎఫెక్ట్ కావాలి. ఆ తరహా క్యాన్సర్లు అక్కడ డయాగ్నోజ్ కాలేదు. ఇదే అంశంపై సీఎం కూడా రివ్యూ చేశారు.

## కలెక్టర్ల పనితీరు నిరంతరం సమీక్షిస్తాం




-మొదటిపేజీ తరువాయి

9 నెలల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫింఛన్‌లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.200 ఉన్న పింఛన్‌ను 2014లో రూ.2 వేలు చేశాం. ఇప్పుడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైనవారికి మానవతా దక్పదంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియజేయాలి. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడానికి 204 అన్నా క్యాంటీన్‌లు నెలకొల్పాం. కలెక్టర్‌లు కూడా అన్నా క్యాంటీన్‌లను సందర్శించాలి. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతి రాజధాని పనులు కూడా చేపట్టాం. గత ప్రభుత్వం రోడ్ల మరమ్మతులను పట్టించుకోలేదు. ఎక్కడ చూసినా గోతులే ఉన్నాయి. అందుకే రూ.861 కోట్లతో 20 వేల కి.మీ మేర గుంతలు పూడ్చివేస్తున్నాం. దాదాపు 95 శాతం మేర పనులు పూర్తయ్యాయి. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునేవారికి కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సీడీ ఇస్తున్నాయి. జిల్లాల మధ్య తలసరి ఆదాయంలో వచ్చిన మార్పులపై కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2022%-%23 సంవత్సరానికి గాను సత్యసాయి జిల్లాలో తలసరి ఆదాయం 2,19,234 రూపాయలు, అనంతపురం జిల్లాలో 2,33,521 రూపాయలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1,93,763 రూపాయలుగా నమోదైంది. సాధారణంగా అనంతపురం జిల్లా కరువు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాగా పరిగణించబడుతుంది. అయితే, కోనసీమలో తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుందని భావిస్తారు. ఉద్యానవన రంగంలో సాధించిన అభివద్ధి కారణంగా అనంతపురం జిల్లాలు తలసరి ఆదాయంలో వద్ధిని సాధించింది. తలసరి ఆదాయంలో ముందున్న జిల్లాలలోని ఉత్తమ విధానాలను వెనుకబడిన జిల్లాలలో కూడా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వేసవిలో ఇబ్బందులు లేకుండా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటికే 9,044 నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం జరిగింది. మరో 15 రోజుల్లో మరో 12,138 తొట్టెల ఏర్పాటు పూర్తిచేయాలి. ఇందుకు కలెక్టర్లు చొరవ చూపాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## వచ్చే నెల మొదటి వారంలోనే మెగా డీఎస్సీ

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు. 9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు. మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే

# వర్సెస్ ఎంపీ

**గుంటూరు :** చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజని, నరసరావుపేట టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు మధ్య పరస్పర ఆరోపణలు జోరుగా సాగుతున్నాయి. వైసీపీలో హయాంలో ఆరోగ్యశాఖ మంత్రిగా మొన్న విడదల రజిని తన నియోజకవర్గంలో స్టోన్ క్రషర్స్ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేశారంటూ ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ౦అః కేసులు నమోదు చేసింది. రేపో మాపో విడదల రజని అరెస్టు తప్పదు అంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై భగ్గుమన్న రజని టిడిపి నేతలపై ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుత నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు తనపై కక్ష కట్టారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. స్థానికంగా ఉన్న స్టోన్ క్రషర్ యజమాని నుండి రెండు కోట్లకు పైగా డబ్బులు వసూలు చేశారనేది ఆమెపై ఉన్న ఆరోపణ.మాజీ మంత్రి విడదల రజని చేసిన ప్రధాన ఆరోపణ తన కుటుంబాన్ని ప్రస్తుత ఎంపీ లావు కృష్ణదేవరాయులు టార్గెట్ చేశారని తన ఫోన్ కాల్ డేటాను సేకరించే ప్రయత్నం కూడా గతంలోనే చేశారని జర్మనీలో ఉంటున్న తన మరిది ని కూడా కేసుల్లో ఇరికించే కుట్ర జరుగుతుందని. నిజానికి ఒకప్పుడు కృష్ణదేవరాయలు కూడా వైసిపి ఎంపిగానే ఉండేవారు. అప్పటినుంచే వారిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయి. 2020లో గురజాల పోలీస్ స్టేషన్లో తనకు అవమానం జరిగిందని దాని వెనక అప్పటి వైసీపీ ఎంపీ కృష్ణదేవరాయల అధికార దుర్వినియోగం ఉందని రజని ఆరోపించారు. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు నేపథ్యంలో కృష్ణదేవరాయలు టిడిపిలోకి రావడం నరసరావుపేట ఎంపీగా గెలుపొందడం జరిగిపోయింది. మరోవైపు వైసీపీ ఓటమి పాలయ్యింది. అప్పటినుంచి తనను కేసుల్లో ఇరికించే కుట్రలు ఎక్కువ అవుతున్నాయని విడదల రజని ఆరోపిస్తున్నారు. తనపై విడదల రజని చేసిన ఆరోపణలకు ఢిల్లీలో ఎంపీ లావు కృష్ణ దేవరాయలు కౌంటర్ ఇచ్చారు. తనకు బూతులు రావని, మాజీ మంత్రి రజినీలా అబద్దాలు ఆడడం రాదని ఆయన అన్నారు. రజిని కాల్ డేటా సేకరించి ప్రయత్నం తాను చేయలేదని తన ఇంట్లో కూడా మహిళలు ఉన్నారని వాళ్ళకో న్యాయం రజనీ కో న్యాయం అంటూ ఉండదని చెప్పుకొచ్చారు. రజినీ మాటలు వెనక ఎవరున్నారో తనకు తెలుసని చెప్పిన కృష్ణదేవరాయలు ఎవరో స్టోన్ క్రషర్ యజమాని ఇచ్చిన కంప్లైంట్ కు తనకు సంబంధం ఏంటని అన్నారు. తమ చాలా ఏళు ్లగా విద్యాసంస్థలు నడుపుతున్న ప్రభుత్వం నుంచి భూమిని తీసుకున్న సందర్భమే లేదని అన్నారు. పది రోజుల క్రితం విడదల రజని ఒక మధ్యవర్తి ద్వారా కేసులు నుంచి తనని తప్పించమని రాయబారం నడిపిన మాట వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. స్టోన్ క్రషర్ యజమాని నుండి తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని చెప్పిన మాట నిజమో కాదో రజిని చెప్పాలని ఆయన అన్నారు.చేసిందంతా చేసి ఇప్పుడు ఇలా తనపై విమర్శలు చేయడం కరెక్ట్ కాదని చట్టం తన పని తాను చేసుకు పోతుందని కృష్ణదేవరాయలు మాజీ మంత్రికి కౌంటర్ ఇచ్చారు. తను వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా ఎవ్వరి పైనా ఎలాంటి విమర్శలు చేయలేదని తనను అనవసరంగా రెచ్చగొట్టొద్దని ఆయన స్పష్టం చేశారు. మరి రానున్న రోజుల్లో ఈ వివాదం ఇంకెన్ని టర్న్లు తీసుకుంటుందో చూడాలి.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అభ్యర్థులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 25) ఏపిపిఎస్‌సి పరీక్షలకు హాజరగు అభ్యర్ధులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏపిపిఎస్‌సి పరీక్ష జరుగుతున్న ఒంగోలులోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా సెంటర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ఏపిపిఎస్‌సి పరీక్షలకు హాజరగు అభ్యర్ధులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు, వైద్య శిబిరాలు, తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మార్కాపురం నందు గల కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల, డాక్టర్ శామ్యూల్ జార్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు, ఒంగోలు లోని రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూట్, రైజ్ కృష్ణ సాయి గాంధీ గ్రూప్ అఫ్ ఇన్‌స్టిట్యూట్, నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా సెంటర్, బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు పరీక్షలు నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఉదయం 9.30 నుంచి 12 గంటలు వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటలు వరకు పరీక్ష జరుగుతుందని చెప్పారు. ఉదయం జరిగిన పరీక్షకు 797 మంది అభ్యర్ధులు హాజరు కావల్సిఉండగా, 372 మంది హాజరు

4



# మాకు లంచాలు ఇవ్వండి...! ఇస్తేనే బిల్లులు చేస్తాం...!!

### ఇదీ పొదిలి ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ - డివిజన్ అధికారుల వ్యవహారం

### అధికారుల టార్గెట్ రూ.50 లక్షలు ?

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 25)
మాకు లంచాలు ఇవ్వండి...ఇస్తేనే బిల్లులు చేస్తాం అనే పరిస్థితికి పొదిలి ఆర్‌డబ్ల్యుఎస్ డివిజన్ అధికారులు వచ్చారనే ప్రచారం సాగుతోంది. చాలా రోజుల నుంచి ప్రభుత్వం నుంచి ఏ బిల్లులు పడలేదు. ఒక్క సారిగా సుమారు రూ.13 కోట్లు బిల్లులకు ఆమోదం వచ్చింది. రాక రాక వచ్చిన అవకాశాన్ని వదులుకునేందుకు పొదిలి ఆర్‌డబ్ల్యుఎస్ డివిజన్ అధికారులు ఏ మాత్రం సిద్ధంగా లేరన్న ఆరోపణలు కాంట్రాక్టర్ల నుంచి వినిపిస్తున్నాయి. ఏకంగా ప్రతి బిల్లుకు 3 నుంచి 5 శాతం డిమాండ్ చేస్తున్నట్లు కాంట్రాక్టర్లు చెబుతున్నారు. అంటే ఈ రూ.13 కోట్లలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు అక్షరాల రూ.39 లక్షల నుంచి రూ.65 లక్షలు కావాలని డిమాండ్ చేస్తున్నారని కాంట్రాక్టులు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి సారిగా ఇంత పెద్ద మొత్తంలో బిల్లులు ప్రభుత్వం నుండి విడుదల కావడంలో పొదిలి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు మాముళ్ళ కోసం అరువులు చాస్తున్నారని ప్రచారం సాగుతోంది. అధికారులతో పాటు సిబ్బంది కూడా తమ జేబులు ఎప్పుడు నిండుతాయా అని ఎదురుచూస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది. ఉన్నతాధికారులు ఈ వ్యవహారం పై దృష్టి సారించి ఈ లంచాధికారుల పై చర్యలు తీసుకోవాలని పలువురు కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

# సైబర్ నేరాల చేధనకు ప్రత్యేక సైబర్ శిక్షణ ఎంతో దోహదం



### ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని సైబర్ నేరాలు అడ్డుకట్ట వేసేలా ప్రణాళిక

### అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 25)
ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని లక్ష్యంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్ నుండి కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న పోలీసు సిబ్బందికి సైబర్ నేరాలు, సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ను దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడే వారిని గుర్తించి శిక్షించేందుకు వీలుగా శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ కె నాగేశ్వరరావు మాట్లాడుతూ నిత్య విద్యార్థిగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాజంలో జరిగే మోసాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సైబర్ నేరాలపై సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్ వి సూర్యనారాయణ, ఐటి కోర్ సిబ్బంది అందించే శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ప్రస్తుత సమాజంలో ప్రజలు ఎక్కువగా సైబర్ నేరాల బారిన పడుతున్న నేపథ్యంలో సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందించుకోవాలన్నారు. ఓ.టి.పి నేరాలు, ఆన్ లైన్ మోసాలు, ఓ.టి.పి లేకుండా చేసే మోసాలు, ఉద్యోగాల పేరిట ఎర వేసి ప్రజలను మోసం చేసే వారిని, ఇతర సైబర్ మోసాలకు పాల్పడే నేరగాళ్ళను సాక్ష్యాధారాలతో కఠిన శిక్షలు పడేలా చూడాలన్నారు. పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్.ఐ.ఆర్ మేనేజ్మెంట్, స్టేషన్ మేనేజ్మెంట్, ఈ కోర్ట్ లు, క్రిమినల్ ఇంటెలిజెన్స్ సిస్టం తదితర అంశాల్లో మెళకువలు నేర్పిస్తారన్నారు. సిసిటిఎన్ఎస్‌లో ఎఫ్ఐఆర్ మొదలు ముద్దాయిలకు శిక్షపడే అంతా వరకు సంధించిన డాక్యూమెంట్స్ అప్లోడ్ ఏ విధంగా చేయాలో శిక్షణలో నేర్పిస్తారన్నారు. సైబర్ మోసాలకు గురైన వారికి 1930 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయడంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. భౌతిక పోలీసింగ్ తో పాటు డిజిటల్ పోలీసింగ్ పై అవగాహన కలిగి ఉండాలని, సి.సి.టి.ఎన్.ఎస్, ఈ-కాప్స్ పై పట్టు సాధించాలన్నారు. ఈ శిక్షణలో కంభం సీఐ మల్లికార్జున రావు, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, కొండేపి సీఐ సోమశేఖర్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





# సిఎం సమీక్షలో జిల్లా కలెక్టర్, ఎస్పీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 25)
అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి




జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ ఆర్ దామోదర్ లు పాల్గొన్నారు.



## అభ్యర్థులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి



కావడం జరిగిందని, 425 మంది పరీక్షకు హాజరుకాలేదు. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 475 మంది అభ్యర్థులు హాజరు కావల్సిఉండగా, 215 మంది హాజరు కావడం జరిగిందని, 260 మంది పరీక్షకు హాజరుకాలేదు.



# ప్రచారం ఘనం.. ఆచరణ శూన్యం

### పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయని ప్రభుత్వం
### ఆటోలను ఆశ్రయిస్తున్న వైనం
### ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు పీవీ శేషయ్య



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 25)**
పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ చూయించి ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేయవచ్చని ప్రభుత్వం ఘనంగా ప్రచారం చేసిందని, పరీక్షలు అనంతరం విద్యార్థులను గాలికి వదిలివేయడం జరిగిందని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు పివి శేషయ్య అన్నారు. వెలిగండ్ల సెంటర్లో ఏడు స్కూల్స్ నుంచి 400, హెచ్ఎం పాడు సెంటర్లో 9 స్కూల్స్ నుంచి 284, పీసీపల్లి సెంటర్లో 8 స్కూల్స్ నుంచి 374 మంది పరీక్షలకు హాజరవుతున్నారు. కానీ విద్యార్థులందరూ ఆర్టీసీ వేళలపై నమ్మకం లేక సకాలంలో గమ్యం చేరుకుంటామని గ్యారెంటీ లేక, ఎవరికి వారు ఆటోలు ఇతర ప్రయాణ సాధనాల ద్వారా పరీక్ష కేంద్రాలకు చేరుకుంటున్నారు. పరీక్ష 9:30 కు ప్రారంభమై 12:45 ముగుస్తుంది. పరీక్ష ముగిసిన వెంటనే వందలాది మంది విద్యార్థులను గమ్యం చేర్చేందుకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఏర్పాట్లు లేవు. చివరకు గంటల తరబడి నిరీక్షించి ప్రైవేటు వాహనాలపై ఆధారపడి మూడున్నర గంటలకు ఆకలితో ఇంటికి చేరుతున్నారు. గుడ్డిలో మెల్లగా పీసి పల్లి కేంద్రంలో పరీక్ష ముగిసిన సమయానికి కేవలం ఒక బస్సును మాత్రమే అందుబాటులో ఉంచారు. దీనిలో పెదర్లపాడు గుంటుపల్లి విద్యార్థులు మొత్తం 148 మంది వీరందరూ ఒకే బస్సులో ప్రయాణం చేయడం ఎలా సాధ్యం? వెలిగండ్ల పీసీ పల్లి సెంటర్ కు హాజరయ్యే విద్యార్థులందరూ దాదాపు ఒకే రూట్లో ఇంచుమించుగా ఉంటారు. హెచ్ఎం పాడు పరీక్ష కేంద్రానికి చేరే విద్యార్థులందరూ నాలుగు రకాల రూట్ల నుంచి రావాలి. చాలా కష్టంతో కూడుకున్న ప్రయాణం ఇది. మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం ఏర్పాట్లు గురించి గొప్పలు చెబుతున్న పాలకులు, టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్షలు ముగిసిన వెంటనే 12:30కు అన్నీ కేంద్రాలకు తగినన్ని ఆర్టీసీ బస్సులను తరలించి విద్యార్థులను ఈ ఎండల బారి నుండి సురక్షితంగా సకాలంలో ఇళ్లకు చేర్చవలసిందిగా పివి శేషయ్య ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## కార్యాలయాల చుట్టూ చిల్ల చెట్లు, పిచ్చి మొక్కలు పట్టించుకోని అధికారులు







**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 25)**
నూతనంగా చేపట్టిన స్థానిక ఆశ్రమ పాఠశాలకి ఒకవైపు తహసిల్దార్ కార్యాలయం మరోవైపు ప్రాథమిక వైద్యశాల అలాగే రైతు భరోసా కేంద్రం సమీపంలో జూనియర్ కళాశాల ఉన్నాయి. నిత్యం ఆయా కార్యాలయాలకు ప్రజలు వస్తుంటారు. ఈ కార్యాలయ చుట్టూ చిల్ల చెట్లు, పిచ్చి మొక్కలు నిండి ఉన్న దీనిపై ఆ శాఖ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎప్పుడు ఏదో ఒక పని మీద కార్యాలయానికి, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలకి తహసిల్దార్ కార్యాలయానికి, మండల పరిషత్ కార్యాలయానికి నిత్యం ప్రజలు వస్తుంటారు. చిల్ల చెట్లు, పిచ్చి మొక్కలు ఎక్కువగా ఉండటం వలన విష సర్పాలు, తేళ్లు ఉండి కార్యాలయాల చుట్టూ సంచరిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఆయా శాఖ అధికారులు పట్టించుకోని చిల్ల చెట్లు, పిచ్చి మొక్కలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# 29న శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని తిరునాళ్ల ఏర్పాట్లు పై సమావేశంలో చర్చ

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 25)**
శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని తిరునాళ్ల ఏర్పాట్లపై మార్కాపురం బీసీ భవన్‌లో కమిటీ అధ్యక్షులు పల్లెబోయిన వెంకటరాజు యాదవ్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది



కాటమరాజు తిరణాల సందర్భంగా ఈనెల 29వ తేదీ శనివారం సాయంత్రం రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుమారు 100 అడుగుల ఎత్తు పైగా ఉన్న నాలుగు ఎలక్ట్రికల్ ప్రభలను వివిధ రాజకీయ పార్టీల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఇంతవరకు ఎప్పుడూ కూడా దేవస్థానం యొక్క కమిటీ తీర్మానం మేరకు ఒక ఎలక్ట్రికల్ ప్రభను ఏర్పాటు చేసి వీనుల విందైన పసుందైన ఆనందాన్ని వచ్చినటువంటి భక్తులకు అందజేసే వారమన్నారు. కానీ అనేకమంది రాజకీయ పార్టీల నాయకులు ఈ విధంగా స్పందించి సుమారు నాలుగు ఎలక్ట్రికల్ ప్రభలు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా వారందరికీ కూడా ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తుందన్నారు. సుమారు 30 వేల మంది పైచిలుకు ఉన్నటువంటి భక్తుల కోసం ఉచితంగా అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఉదయం 11 గంటలకు అన్నపూర్ణాదేవికి అన్న సంతర్పణ పూర్తి చేసిన అనంతరం భోజన వసతిని ప్రజలకు అందజేస్తామని ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ తెలియజేశారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు స్వామివారి దర్శనానికి వచ్చేటువంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సబ్ కలెక్టర్‌ను సహకారం అందించమని అడగడం జరిగిందని , అదేవిధంగా సంబంధిత పోలీస్ శాఖ అధికారులతో కూడా మాట్లాడి తిరునాళ్ల రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తగు విధంగా సహాయం చేయమని అర్థించడం జరిగిందని పి ఎల్ పి యాదవ తెలిపారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర యాదవ సంఘం కార్యవర్గ సభ్యులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, రియల్ ఎస్టేట్, రాంబాబు, వెంకటేష్, నాగం రామకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

# 28న జరిగే సీపీఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 25)**
ఈనెల 28వ తేదీన జరిగే యర్రగొండపాలెం నియోజకవర్గ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని, మార్చి 23 నుండి ఏప్రిల్ 14 వరకు ఈ ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని జాతీయ సమితి పిలుపునిచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీలో ఈ రాష్ట్రంలో 34 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గత కొన్ని సంవత్సరాల నుంచి కమ్యూనిస్టు పార్టీ, ప్రజా సంఘాలు ఆందోళన చేసినటువంటి ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు, పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, మార్కాపురం ను జిల్లా చేయాలని, ఈ ప్రాంతంలో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని ఈనెల 28వ తేదీన జరిగే నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో చర్చించి పోరాట రూపం నిర్ణయించుకుంటామని తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీ మండల కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, సభ్యులు, సానుభూతిపరులు హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే వి కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, రైతు సంఘం నాయకులు సాంబశివరావు, వై వెంకట శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఖరీఫ్ యాక్షన్ ప్లాన్

### ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యం, మెరుగైన పంటల దిగుబడి
### జిల్లా ప్రాజెక్టు అధికారి మాలకొండయ్య






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 25)**
ప్రకృతి వ్యవసాయంపై మూడురోజుల అవగాహన సదస్సులు నిర్వహించామని ఏపీ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ (ఎపిసిఎన్ఎఫ్) జిల్లా ప్రాజెక్టు అధికారి మాలకొండయ్య తెలిపారు. సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఖరీఫ్ యాక్షన్ ప్లాన్-2025ను రూపొందించినట్లు మాలకొండయ్య తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ నగరంలోని ఓ హెూటల్‌లో మూడు రోజుల వర్క్‌షాపును నిర్వహించామన్నారు. ఈ వర్క్‌షాపులో ప్రకృతి వ్యవసాయంలో అవలంబించాల్సిన పద్ధతులు, మెళకువలపై స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతు సాధికార సంస్థ సభ్యులకు అవగాహన కల్పిస్తూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌ను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు అధికారి మాలకొండయ్య మాట్లాడుతూ భూమి సారవంతానికి అవసరమయ్యే నవధాన్యాలను ఉత్పత్తి చేయడం, రైతులకు అందించి మట్టి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, పంట వైవిధ్యాన్ని పెంచడం, రైతుల సాధికారతను పెంపొందించే దిశగా ఎపిసిఎన్ఎఫ్ ముందుకు సాగుతోందన్నారు. ఏపీ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025-26 ను అధికారికంగా ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా సహజ వ్యవసాయ పద్ధతులను వేగంగా ప్రోత్సహించడం, ప్రస్తుత పురోగతిని అంచనా వేయడం, ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, భవిష్యత్తు లక్ష్యాలను నిర్ణయించడం ప్రధాన లక్ష్యంగా వివరించారు. గ్రామ సంస్థలు, రైతులు, వ్యవసాయ రంగ ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. గ్రామ, మండలం, జిల్లా స్థాయిలో లక్ష్యాలను సాధించేందుకు కార్యాచరణ ప్రణాళికలను అభివృద్ధి చేయడం, సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, ప్రచారాలు, శిబిరాలు నిర్వహించడం, సూర్యమండలం మోడళ్లను అమలు చేయడం. ప్రీ-మాన్సూన్ డ్రై సోవింగ్ ద్వారా రైతులను ప్రోత్సహించడం మొదల్కెన అంశాలు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ అమలులో ప్రధాన లక్ష్యాలుగా వివరించారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌ను విజయవంతం చేయడంలో విద్యార్థులు, గ్రామసంఘాల నాయకులు, స్వయం సహాయక సభ్యులు ప్రచార కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సహజ వ్యవసాయంలో విజయవంతమైన రైతులను ప్రోత్సహించి, వారి అనుభవాలను పంచుకోవడం ద్వారా సహజ వ్యవసాయాన్ని ఎక్కువమంది చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. 4 నుంచి 6 ప్రధాన పంటలతో పాటు 25 వైవిధ్య పంటలను సాగు చేసి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మరియు దిగుబడిని పెంచవచ్చన్నారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతను వినియోగించి సహజ వ్యవసాయ ప్రయోజనాలను ప్రదర్శించడం, సూర్యమండలం మోడల్ ద్వారా వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులను అమలు చేయడం, నేలలో తేమను నిల్వ చేసి, సూక్ష్మ జీవుల చురుకుదనాన్ని పెంచడం ద్వారా మంచి పంటల దిగుబడి పొందవచ్చన్నారు. సజ్జ, కందులు మరియు ఇతర స్థానిక పంటలను సాగు చేయడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చన్నారు. 2019-20లో ప్రారంభమైన పిఎండిఎస్ ద్వారా మట్టిలో సేంద్రీయ పదార్థాలు పెరిగడం మరియు దిగుబడి మెరుగుపడిందన్నారు. 2025-26 నాటికి సహజ వ్యవసాయాన్ని 12.5 లక్షల మంది రైతులు అనుసరించేలా విస్తరించాలనే లక్ష్యంతో ఎపిసిఎన్ఎఫ్ పనిచేస్తోందని చెప్పారు. 365 కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపి మెరుగైన ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ వర్క్ షాప్ లో డిఎల్ఎంటి మునిరత్నం, స్టేట్ యాంకర్ రవిచంద్ర, తదితరులు శిక్షణ ఇచ్చారు.

## ఘనంగా రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 25)**

టీం రామ్ చరణ్ ఒంగోలు సభ్యులు ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలులోని చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కూటమిపక్ష నాయకుల సమక్షంలో మొదటి రోజు చెన్నకేశ స్వామి ఆలయము నందు, ఆంజనేయస్వామి ఆలయం నందు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు చనపతి రాంబాబు మాట్లాడుతూ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రానున్న రోజుల్లో మంచి చిత్రాలు చేసి కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని, అన్నయ్య మెగాస్టార్ చూపిన సేవా మార్గంలో బాబాయ్ పవన్ కళ్యాణ్ వేసిన బాటలో నడిచి ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. అలానే 27వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పప్పు శ్రీను మాట్లాడుతూ పార్టీలు వేరైనా అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి అంటే అభిమానం అని సేవ అంటే గుర్తొచ్చేది మెగా అభిమానిని మెగా పవర్ స్టార్ రాంచరణ్ బాబు కూడా వారి తండ్రి చిరంజీవి బాటలో నడిచి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. జనసేన నాయకులు కుర్ర ప్రసాద్ మాట్లాడుతూ చిరుతగా ప్రారంభమైన తన ప్రయాణం మంగళవారం ప్రపంచ స్థాయికి ఎదిగిన విధానం భావితరాలకు ఆదర్శనీయమని, రానున్న రోజుల్లో కూడా మరింత ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఒంగోలు నగర కార్యదర్శి ఆకుపాటి ఉష మాట్లాడుతూ రక్తదానం అంటే గుర్తొచ్చేది మెగా కుటుంబం అని, చిరంజీవి సేవ మార్గం వైపు నడిపిస్తే , పవన్ కళ్యాణ్ మమ్మల్ని రాజకీయం వైపు నడిపించారన్నారు. చివరి వరకు వారితోనే మా ప్రయాణం ప్రయాణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల,దండే అనిల్,ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, 3వ డివిజన్ అధ్యక్షులు షేక్ ముంతాజ్, 2వ డివిజన్ అధ్యక్షులు బ్రహ్మనాయుడు, 16వ అధ్యక్షులు శ్రీహరి, ఉపాధ్యక్షులు కర్రీ శ్రీకాంత్, 19వ డివిజన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శీను, టీడీపీ 25వ డివిజన్ అధ్యక్షులు అజయ్ పులవర్తి, నాయకులు చారి, జనసేన నాయకులు తాడి దానమూర్తి, తాళ్లూరి సాయి కుమారి, అవినాష్ పర్చూరి, ఆనంద్ నాయుడు, కత్తుల సాయి, గణేష్ బెజవాడ, మని, శివ, తదితరులు పాల్గొన్నారు.

## సాధ్యమైనంత వరకు గిరిజనులకు న్యాయం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 25)**

మండలంలోని వీరేపల్లి గ్రామ సచివాలయం నందు మంగళవారం అటవీ భూములపై గిరిజనులుకు సాగుబడి హక్కు కలిగించుటకు అటవీశాఖ ఐటీడీఏ ఎస్టీ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి కందుకూరు సబ్ కలెక్టర్ ముఖ్యంగా పాల్గొని వారి యొక్క విన్నపాలను, వారు భూమి మీద సాగుబడి విధానాన్ని ఎప్పటినుంచి చేసుకుంటున్నారు. ఏమేమి పంటలేస్తారు. 2005 గిరిజన చట్టానికి ముందు నుంచే సాగుబడి చేస్తున్నారా! గిరిజన చట్టం వచ్చిన తర్వాత వేస్తున్నారని వివరాలు స్వీకరించి వారిచ్చిన సమాచారం మేరకు సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. గిరిజనులని సాధ్యమైనంత వరకు చట్టం ప్రకారం న్యాయం చేయగలమని ప్రజలకు తెలియజేసినారు. ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారులు, ఐటీడీఏ అధికారులు, ఎస్టీ కార్పొరేషన్ అధికారులు, మండల అధికారులు, గిరిజన సంఘ నాయకులు, వనసంరక్షసమితి కమిటీ సభ్యులు, సాగుబడి చేసుకుంటున్న గిరిజన (యానాది) కుటుంబాలు, గ్రామానికి సంబంధించిన ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఏపీపీఎస్సీ ఎగ్జామ్స్ పెద్దారవీడు ఎస్ఐ పి అనిల్ కుమార్




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 25)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఏపీపీఎస్సీ ఎగ్జామ్స్ కు సంబంధించి పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలోని కిట్స్ కాలేజీ నందు ఎగ్జామ్స్ సెంటర్ని కేటాయించగా, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ఎగ్జామ్స్ సజావుగా జరిగేలా బందోబస్తు నిర్వహించారు. బందోబస్తును ఎస్ఐ పి అనిల్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షించారు.

# కేసులకు బెదిరే ప్రసక్తే లేదు మాజీ మంత్రి కాకాణి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 25)**

కూటమి ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించినా, ధైర్యంగా ఎదుర్కొంటాం తప్ప, భయపడమని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ముత్తుకూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి సమావేశమై మాట్లాడారు. రాజకీయంగా పోరాడలేక మాపై అక్రమ కేసులకు పాల్పడుతున్నారన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు అందరం భయపడకుండా ఎదుర్కొంటామన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. కేసులు, అరెస్టులు, దాడులు, విధ్వంసపాలనతో రాష్ట్రం అట్టుడుకుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి బలమైన ఎదురుగాలులు వీస్తున్నాయి. జగన్మోహన్ రెడ్డి పాలన తిరిగి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జగనన్న 2.0పాలనలో కష్టపడిన నాయకులు, కార్యకర్తలను గుర్తిస్తామన్నారు. జగనన్న 2.0పాలనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను హింసించిన వారిని ఎవ్వరిని విడిచిపెట్టమన్నారు. అధికారం ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఇబ్బంది పెడితే, ఇబ్బంది పెట్టిన వారిని వంద రెట్లు అధికంగా ఇబ్బందుల పాలు చేయడం ఖాయమన్నారు. జిల్లాలో పండించిన ధాన్యాన్నికి గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారు. సోమిరెడ్డి దళారులతో అంటకాగుతూ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా, ద్రోహం చేస్తున్నాడన్నారు. సోమిరెడ్డి పాపాలన్ని నమోదు చేస్తున్నాం, వడ్డీతో సహా సోమిరెడ్డికి తిరిగి చెల్లించడం ఖాయమన్నారు. సోమిరెడ్డితో సహా, రైతుల శ్రమను దోచుకుంటున్న దళారులను ఎవ్వరినీ విడిచిపెట్టమని హెచ్చరించారు. గ్రామాల వారిగా బాధ్యతలు నిర్వర్తించగలమన్న వారికి పార్టీ పదవులు అప్పగిస్తామన్నారు. గ్రామాలలో ఎటువంటి సమస్య వచ్చినా, సత్వరమే స్పందించి అండగా నిలుస్తామన్నారు. గ్రామాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై, అధికారం లేకపోయినా, ప్రజల అవసరాలను గుర్తించి, ఆదుకునేందుకు ప్రయత్నించండన్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా పని చేద్దామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలు తప్ప, అభివృద్ధి జాడ కనిపించడం లేదు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా, తక్షణమే స్పందించేందుకు సిద్ధమని మాజీ మంత్రి కాకాణి అన్నారు.



# 29న శ్రీకృష్ణదేవరాయ "విశ్వావసు నామ ఉగాది" వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 25)**

శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో 29వ తేదీన జరుగనున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది మహోత్సవ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని ఒంగోలు నగర కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా తెలుగువారికి అత్యంత ప్రధానమైన ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ప్రముఖ సాహితీ వేత్తలకు కుర్రా కోటి సూర్యమ్మ స్మారక పురస్కారాన్ని అందించటం, కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ సాహితీ సంస్థ కార్యవర్గాన్ని అభినందించారు. సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ స్థానిక కాపు కళ్యాణ మండపంలో 29వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి పంచాంగ శ్రవణంతో శ్రీ విశ్వావసునామ ఉగాది కవితా మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అన్నారు. చందు డాన్స్ అకాడమీ వారిచే వినూత్న సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు జరుగుతాయని అన్నారు. అనంతరం జరిగిన ప్రధాన సభలో శ్రీమతి కుర్రా కోటి సూర్యమ్మ స్మారక సాహిత్య జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కప్పగంతుల మధుసూదన్‌కు, శ్రీ విశ్వావసు నామ ఉగాది ప్రతిభా పురస్కారాలను సాహిత్య సాంస్కృతిక సేవా రంగాలలో విశేషంగా కృషి చేస్తున్న యు.వి రత్నం, లంకా ప్రసన్న కుమార్ శర్మ, మెడబలిమి సాంబశివరావు, దన్నారపు మస్తాన్ రావు, సుంకర కళ్యాణి స్వర్ణ హర్షిత తదితరులకు అందజేస్తామని ఆయన తెలిపారు. కనుక కవులు కళాకారులు సాహితీవేత్తలు తెలుగు భాషాభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ అధ్యక్షుడు ఈదుపల్లి గుర్నాథరావు, కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు,ప్రముఖ ఇ.యన్.టి వైద్యులు నారపుశెట్టి శ్రీనివాసరావు, మున్సిపల్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య,వివిధ సంస్థల ప్రతినిధులు అనుమల మహేంద్ర కుమార్, మద్దులూరి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎండవేడికి డ్రిప్ వాటర్ పైపులు అగ్నికి ఆహుతి







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 25)**

కొండపి మండలం కొండపిలోని వేమవరపు శ్రీనివాసరావు రైతుకు చెందిన డ్రిప్ ఇరిగేషన్ పైపులు ఖాళీగా ఉన్న పొలంలో నిల్వ చేశారు . ఎండవేడికి మంటలు అంటుకోవడంతో పొదిలి రోడ్డు మొత్తం నల్లటి పొగతో కమ్ముకు పోయింది. హుటాహుటిన ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పటంతో పెద్ద పెను ప్రమాదమే తప్పిందని చుట్టుపక్కల ఇళ్లలో ఉన్న వారు తెలిపారు. పైపులు విలువ ఐదు లక్షలు ఉంటుందని మంటల్లో పైపులు కాలిపోవడంతో వేమవరపు శ్రీనివాసరావు రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## 29న టీడీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 25)**

మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు కోరారు. అనంతరం మండల హెడ్ క్వార్టర్‌లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుగుతాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నీరు, డ్రైనేజీ సమస్యల పై పొదిలిలో నేడు నిరసన

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 25)**

పొదిలి నగర పంచాయతీలో తాగు, వాడుక నీరు, పారిశుద్ధ్య సమస్యలపై నగర పంచాయతీ కార్యాలయం వద్ద జరిగే నిరసనలో ప్రజలు పాల్గొనాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రమేష్, సిపిఎం పొదిలి ప్రాంతీయ కమిటీ కన్వీనర్ పి.బాల నర్సయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. పొదిలి నగర పంచాయ తీలోని నేత పాలెం,ప్రకాష్ నగర్, బి. సి. కాలనీ, ఇస్లాంపేట, బ్రహ్మయ్యతోట, ఎంప్లాయిస్ కాలనీలతో పాటు అనేక కాలనీలలో ప్రజలు తీవ్ర నీటి సమస్య ఎదుర్కొంటు న్నారు. వాడుకనీరు సైతం అందుబాటులో లేక డ్రమ్ము రూ.30లు పెట్టి కొనుక్కొంటున్నారు. 5 గురు సభ్యులు గల కుటుంబం రోజుకి వంద రూపాయలు నీటి కోసం ఖర్చుపెడుతున్నారు. ఇంతటి నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న పొదిలిలో ఇండ్లు ఖాళీ చేసి పోతున్న శోధ్యం చూస్తున్నారు తప్ప పెద్ద చెరువును రిజర్వాయర్‌గా మార్చి సాగర్ జలాలతో నింపే పనులు పూర్తిచేసి పొదిలి ప్రజల దాహార్తి తీరుద్దామన్న శిత్తశుద్ధి నాటి వైసీపి, నేటి కూటమి ప్రజా ప్రతినిధులలో కనపడటంలేదు. ఫలితంగా పొదిలి నగరపంచాయితీలో ప్రజలు నీటికోసం అల్లాడుతున్నారు. అయినా బోర్లు మరమత్తులు చేరటంలేదు.నీళ్ళు లేని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే ప్రయత్నం అధికారులు చేయటం లేదు. మరోప్రక్క డ్రైనేజీపై ఆక్రమణల తొలగింపు సాకుతో ప్రొక్లెయిన్ తో ఉన్న కాలువలు పడగొట్టిన ప్రభుత్వం అధికారులు తిరిగి డ్రైనేజీ కాలువలు పునఃనిర్మించకుండా ఆ భారాన్ని ప్రజలపై నెట్టి చేతులు దులుపుకున్నారు. దీంతో ఎక్కడికక్కడ డ్రైనేజీ కాలువలు సక్రమంగా లేక మురుగునీరు నిల్వ ఉండి దోమల నిలయంగా మారి విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో తక్షణం ట్యాంకర్లు ద్వారా నీరు సరఫరా చేయాలని, రోజు మార్చి రోజు త్రాగు నీరు సరఫరా చేయాలని, ప్రజలందరికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, పట్టణంలో డ్రైనేజీని ప్రభుత్వమే నిర్మించాలని, పొదిలి నగర పంచాయితీలో నీటిసమస్య పరిష్కారానికి పెద్ద చెరువును రిజర్వాయర్‌గా మార్చి సాగర్ జలాలతో నింపే పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని జరిగే నిరసనలో ప్రజలు అభివృద్ధికాముకులు పాల్గొనాలని కోరారు.

# మహిళలకు రక్షణ శక్తి మొబైల్ యాప్

## విద్యార్థినులకు ఆత్మ రక్షణకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ పై శ్రీ ప్రతిభలో అవగాహన







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 25)

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఎ.ఆర్. అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు మంగళవారం మహిళా భద్రత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్‌పై శ్రీ ప్రతిభ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు జిల్లా ఆఫీసు నుంచి జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు తమ సిబ్బంది మహిళా పోలీసుస్టేషన్ సి.ఐ. యు. సుధాకర్గారు, యస్.ఐ. వెంకటేశ్వర్లు, తాలూకా పోలీస్ స్టేషన్ యస్.ఐ అనిత , శ్రీ ప్రతిభ కాలేజికి విచ్చేసి, విద్యార్థులనకు మహిళల సంరక్షణకు సంబంధించిన "శక్తి" యాప్‌ను డౌన్లోడ్ చేయించి, శక్తి యాప్ మహిళా రక్షణకు ఏ విధంగా పని చేస్తుందో వివరించారు. మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ నేపథ్యంలో ఒంగోలు పేర్నమిట్ట క్యాంపస్‌లోని శ్రీ ప్రతిభ కాలేజీ, శ్రీ గురుదత్త ప్రాంగణంలో అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయగా 500 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎ.ఆర్. అడిషనల్ యస్.పి. అశోక్ బాబు మాట్లాడుతూ, మహిళలు నగలు, దుస్తులు చదువు, సంపద మీద ఎంత ఆసక్తి ఉన్నదో, అంత ఆసక్తిని ఆత్మ రక్షణపై చూపవలసిన ఆవస్యకత ఏర్పడినది. విజ్ఞానం పెరిగేకొలది నేరప్రవృత్తి కూడా పెరిగింది. ముఖ్యంగా చైన్ స్నాచింగ్, కిడ్నాప్, అత్యాచారాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగుచున్నది. నేడు బ్యాడ్ టచ్, గుడ్ టచ్‌కుఎంత ప్రాధాన్యత ఇవ్వాలో, స్త్రీ బయట ప్రపంచంలో తిరగటానికి ఆత్మరక్షణ విధానాలను తెలుసుకోవాలి. మనపై దాడి చేసే వారి కన్నా మనకు బలం తక్కువ ఉన్నా ఆత్మ రక్షణ పద్ధతుల ద్వారా, నేరస్తుల బారి నుంచి తప్పించుకోవచ్చును అని తెలిపారు. మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ. సుధాకర్, శక్తి యాప్‌లో వున్న విధి విధానాలను గురించి తెలిపారు. అనంతరం మహిళా ఆత్మ రక్షణకు ఉపయోగించే వివిధ ప్రక్రియలను కరాటే ట్రైనర్ శ్రీనివాసరెడ్డి, జయశ్రీ, కొన్ని ప్రయోగాత్మకంగా చూపించడమే గాక, శ్రీ ప్రతిభ కళాశాల, శ్రీ గురుదత్త హైస్కూల్ విద్యార్థులకు నేర్పించి వారి చేత వాటిని చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థినులను ఉద్దేశించి విద్య ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. విద్య ద్వారా మహిళలు స్వయం సాధికారత సాధించి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగగలరని ఆయన చెప్పారు. మహిళా ఆత్మరక్షణ శిక్షణ విద్యార్థినులకు తమ కాలేజీలో ఒక నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వవలసినదిగా పోలీసు వారిని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎ.ఆర్. అడిషనల్ యస్.పి అశోక్ బాబు, సిఐ యు సుధాకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, అనిత, ఇతర అతిథులకు శ్రీ ప్రతిభ విద్యా సంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయలు, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, అధ్యాపేకతర సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ ఆహార భద్రతా మిషన్ పేరు మార్చారా ?

## నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 25)

కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా మిషన్ పేరు మార్చిందా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన పలు అంశాలపై చర్చించారు. పోషకాహార లక్ష్యాల సాధనలో జాతీయ ఆహార భద్రతా మిషన్ పేరు మార్పు ఎంతవరకు సహాయపడుతుందని ప్రశ్నించారు. సాంప్రదాయ రకాల పంటలు, తృణధాన్యాలు, మినుములలో విత్తన లభ్యతను పెంపొందించడంలో ఈ పథకం ఎంతవరకు సహాయపడుతున్నాయో తెలియజేయాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2024-25లో జాతీయ ఆహార భద్రతా మిషన్ పేరును జాతీయ ఆహార భద్రత , పోషకాహార మిషన్‌గా మార్చారన్నారు. వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ దేశంలో పప్పుధాన్యాలు, పోషకాహార ధాన్యాలు, వరిధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి ఎన్ఎఫ్ఎస్ఎం అమలు చేస్తోందన్నారు. జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్ కింద, పంటల ఉత్పత్తి, రక్షణ, సాంకేతికతలు, పంటల విధానం ఆధారిత ప్రదర్శనలు, కొత్తగా విడుదల చేసిన రకాలు, హైబ్రిడ్‌ల ధృవీకృత విత్తనాల ఉత్పత్తి ,పంపిణీ, సమీకృత పోషకాలు, తెగుళ్ల నిర్వహణ పద్ధతులు, పంటల సీజన్‌లో శిక్షణల ద్వారా రైతుల సామర్థ్యాన్ని పెంపొందించడం మొదలైన వాటిపై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రైతులకు ప్రోత్సాహకాలు అందించబడతాయని వివరించారు. అలాగే ప్రధానమంత్రి-రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, కింద రాష్ట్రాల నిర్దిష్ట అవసరాలు, ప్రాధాన్యాల కోసం భారత ప్రభుత్వం సౌలభ్యాన్ని అందిస్తోందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని రాష్ట్ర స్థాయి మంజూరు కమిటీ ఆమోదంతో రాష్ట్రాలు పీఎంఆర్‌కేవీవై కింద తృణధాన్యాలు, మినుము(శ్రీ అన్న స్కీం) సాగును ప్రోత్సహించవచ్చని చెప్పారు.

# అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ దరఖాస్తుల ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 25)

ఏపీలోని 13 జిల్లాల నుంచి అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ 2025-26 కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తూ అభ్యర్థుల కోసం రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించినట్లు గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం కల్నల్ పునీత్ కుమార్ తెలిపారు. అగ్నివీర్స్‌లోని వివిధ కేటగిరీలలోకి రిక్రూట్‌మెంట్ కోసం రిజిస్ట్రేషన్ జాయిన్‌ఇండియన్ ఆర్మీ.నిక్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా చేయవచ్చునని, రిజిస్ట్రేషన్ చివరి తేదీ 10 ఏప్రిల్ 2025 అని, ఒక అభ్యర్థి ఇప్పుడు అగ్నివీర్‌లో రెండు వేర్వేరు కేటగిరీల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (సీఈఈ)ని తొలిసారిగా తెలుగుతో సహా 13 భాషల్లో నిర్వహిస్తున్నామని, ఎన్‌సీసీ ఏ,ఎన్‌సీసీ బీ, ఎన్‌సీసీ సీ సర్టిఫికేట్ హోల్డర్లు, అన్ని కేటగిరీలకు మెరిటోరియస్ క్రీడాకారులకు, అగ్నివీర్ టెక్నికల్ కేటగిరీకి ఐటీఐ,డిప్లొమా అర్హత పొందిన అభ్యర్థులకు కూడా బోనస్ మార్కులు ఇవ్వబడతాయని చెప్పారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులందరూ అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్, అగ్నివీర్ స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తామని, అగ్నివీర్‌గా సైన్యంలో రిక్రూట్‌మెంట్ కోసం మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం కల్నల్ పునీత్ కుమార్ తెలపారు. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మా ఎంపీని విమర్శించే స్థాయి నీది కాదు

## యాగంటి మల్లికార్జునరావు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 25)

నిత్యం ప్రజలతో ప్రజల సమస్యలపై పాటుపడుతున్న మా ఎంపీ కృష్ణదేవరాయలు ఎక్కడ నీవెక్కడ అని యాగంటి మల్లికార్జున రావు మాజీ మంత్రి విడదల రజనీపై ఫైర్ అయ్యారు. ఎంతోమంది పేద విద్యార్థులను ఇంజనీరింగ్ విద్య ద్వారా ఉన్నతమైన విద్య అందించడమే గాక దేశ, విదేశాలలో ఉద్యోగ కల్పనలో ముందు వరుసలో మా ఎంపి ఉన్నారన్నారు. ఎన్నో అక్రమాలు, అన్యాయాలు ,దౌర్జన్యాలు, రౌడీయిజాలు ,అక్రమ మైనింగ్ లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాల అక్రమాలకు తెర తీశావన్నారు. నీకు గుర్తు లేదా నీవు ఎన్నో తప్పులు చేయటం వల్లే చిలకలూరిపేట నుంచే బయటికి నెట్టేసాడు నీ నాయకుడు. నీ స్థాయి గుంటూరులో 50 వేలకు పై గా ఓట్లతో చిత్తుగా ఓడిపోయిన స్థాయి. రాజకీయ అనుభవం లేని గల్లా మాధవి చేతిలోనే ఘోర ఓటమి చవిచూసిన నీవు ఇంకా మారలేదా నీవు మంత్రిగా ఉన్నప్పుడు నీ నియోజకవర్గంలో ఏ వ్యాపారస్తుంతున్ని వదిలావా అని ప్రశ్నించారు. అంగన్‌వాడీ కోడిగుడ్ల , చిక్కిలు దగ్గర నుంచి అక్రమ మైనింగ్ వరకు వదిలావా? రేషన్ మాఫియా ,ఇసుక మాఫియా, మట్టి మాఫియా, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మాఫియాలకు కేరాఫ్ గా నిలిచావన్నారు. గతంలో కాకతీయ పేపర్‌లోనే అక్రమ రేషన్‌కు కేరాఫ్ "విడుదల రజిని" అని శీర్షిక ప్రజలందరూ చూశారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని నీ స్థాయిని మించి విమర్శించడం సరికాదని ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోమని మాచర్ల మార్కెట్ యాడ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు విమర్శించారు. ఆయనతోపాటు తిక్క కొండల, బ్రహ్మం, ఆంజనేయులు, బొట్టు కోటేశ్వరరావు, గోలి వెంకటేశ్వర్లు, సదా బూత్ కన్వీనర్, వీరు, కృష్ణ, మస్తాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 25)

ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో పొదిలి పట్టణంలోని షమ్స్-ఉల్-ఉలూమ్ కాలేజీ నందు మార్కాపురం మాజీ ఏఎంసి ఛైర్మన్, ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ షంషీర్ అలీ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇఫ్తార్ విందు'లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపవాస ప్రార్ధనలు ఫలించి సమాజానికి మంచి జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి షంషుల్ ఉలూమ్ బిఈడి కళాశాల గౌరవ అధ్యక్షులు మీర్జా జాఫర్ అలీ బేగ్, వైసీపీ నాయకులు కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీను, గొలమారి చెన్నారెడ్డి, కంభం మాజీ ఏఎంసి ఛైర్మన్ కె వెంకటేశ్వరరావు, మాజీ మైన్స్ కార్పొరేషన్ డైరక్టర్ కెవి రమణారెడ్డి, పలువురు వైసీపీ, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# "శక్తి యాప్" ఆవశ్యకత గురించి మహిళలకు విస్తృత అవగాహన

## జిల్లా ఎస్పీ తుషార్ దూడి



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 25)

శక్తి యాప్ మగువలకు అండగా రక్షణగా ఉంటూ ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు శక్తి బృందాలు శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి పాఠశాల, కళాశాల విద్యార్థులకు, మహిళలకు మంగళవారం విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. చీరాల డిఎస్పీ మోయిన్ సూచనలతో సబ్ డివిజన్ పరిధిలోని పాఠశాల, కళాశాలలు, ప్రధాన కూడళ్లు, రైల్వే స్టేషన్, బస్టాండ్ ఇతర ముఖ్యమైన ప్రదేశాలను శక్తి బృందాలు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ యొక్క ఆవశ్యకత, ప్రాధాన్యత, శక్తి యాప్ ద్వారా అందించే సేవలు తదితర విషయాల గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఇంచార్జ్ ఎస్.ఐ హరిబాబు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికల కు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రతి మహిళ విద్యార్థులు, బాలికలు వారి యొక్క మొబైల్ ఫోన్ లలో శక్తీ యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఆపద సమయంలో ఎస్ ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే రక్షణ కల్పించేందుకు పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీకు రక్షణ కల్పిస్తూ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు. ప్రయాణ సమయాలలో మహిళలు యాప్‌ను వినియోగించి వారు వెళ్ళవలసిన ప్రదేశంకు సంబంధించిన వివరాలు నమోదు చేస్తే మీ లొకేషన్ ట్రాక్ చేయబడుతుందన్నారు. మీరు వెళ్లాల్సిన మార్గం కాకుండా వేరే మార్గంలోకి వాహనం వెళుతుంటే వెంటనే దగ్గరలోని పోలీసులకు సందేశం చేరుతుందని, వెంటనే వారు మీరు ఉన్న ప్రదేశానికి చేరుకుంటారని తెలిపారు.





# ఎల్ఆర్ఎస్ నిధులతో వినుకొండలో అభివృద్ధి పనులు

## రూ.1.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 25)

కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మున్సిపాలిటీలకు ఎల్ఆర్ఎస్ నిధులు ఇవ్వడం, దానిలో భాగంగా వినుకొండ పట్టణానికి వచ్చిన రూ.3 కోట్ల అభివృద్ధి పనులకు మోక్షం లభిస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అలానే పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆ క్రమంలోనే గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే తీసుకుని వచ్చి జగన్ ప్రభుత్వం పక్కన పెట్టిన వినుకొండ పట్టణం శాశ్వత తాగునీటి పథకం పనులు తిరిగి ప్రారంభించామని, త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చడం కోసం రూ.161 కోట్లు నాడు తీసుకుని వస్తే జగన్ ప్రభుత్వంలో దానిని కనీసం పట్టిం చుకోలేదన్నారు చీఫ్ విప్ జీవీ. వినుకొండ పురపాలక సంఘం పరిధిలోని 23, 31, 32 వార్డుల్లో రూ.1.2 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కృష్ణుడి నగర్, తారకరామ నగర్, రెడ్డి నగర్, కోట్నాల్సా బజార్ లో సీసీ రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. శిలాఫలకాలు ఆవిష్కరించి భూమిపూజ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం వినుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేసిందని, పురపాలక శాఖ మంత్రి నారాయణ సహకారంతో వినుకొండ పట్టణానికి రూ.3 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం రూ. కోటీ 2 లక్షల 60వేల విలువైన పనులు ప్రారంభించామని, జనవరి 28న ప్రజల సమస్యలు విన్నామని, స్వల్ప వ్యవధిలోనే పరిష్కారాలు చూపిస్తున్నామన్నారు. 32వ వార్డు గాయత్రీ నగర్‌లో రెండు సీసీ రోడ్లకు 45 లక్షలు, విష్ణుకుండిని నగర్ డ్రైనేజీకి రూ. 12 లక్షలు, తారకరామనగర్ నగర్‌లో రెండు డ్రైన్లకు రూ. 28లక్షల పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. 23వ వార్డులో రోడ్, డ్రైన్ కోసం రూ. 17.6 లక్షలు పనులకు శంకు స్థాపనలు చేశామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, మున్సిపల్ కమిషనర్ బోస్ చేస్తున్న అభివృద్ధి ప్రయత్నాలకు పూర్తి మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా 20వేల కిలోమీటర్ల గుంతలు పూడ్చుతున్నామని.. ఇప్పటికే రూ. 861 కోట్లతో 19వేల కిలోమీటర్ల మరమ్మతులు పూర్తయ్యాయన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ 30వేల పనులకు శ్రీకారం చుట్టా రని, రూ. 4వేల 800కోట్లలతో గ్రామగ్రామాన అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే 3వేల కి.మీ సీసీ రోడ్లు పూర్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, కమిషనర్ సుభాష్ చంద్రబోస్, పట్టణ అధ్యక్షులు ఆయబ్ ఖాన్, 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, పీవీ సురేష్ బాబు, కౌన్సిలర్లు, బిజెపి నాయకులు లెనిన్ ,జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిశంకర్ శ్రీనివాసరావు, కూటమి

# అగ్నిప్రమాదంలో మూడు ఇళ్లు దగ్ధం







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 25)

వెన్నపూస కాలనీలో గృహాలు తగలబడిన వారికి వెంటనే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి తగిన చర్యలు చేపట్టాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సిపిఐ నాయకులు బూదాల శ్రీనివాసరావులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వినుకొండ నియోజకవర్గం వినుకొండ పట్టణంలోని ఒకటో వార్డు వెన్నపూస కాలనీలో నివసిస్తున్న ప్రజలు ఉదయాన్నే లేచి కూలి పనికి వెళ్లారు ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో తిరుమల రమణ, తిరుమల మార్కు, తిరుమల స్టీవెన్ అను వారి మూడు గృహాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఆ ఇళ్లలో కట్టు బట్టలతో సహా వంట, ఇంటి సామానులు, ఒక లక్ష రూపాయలు డబ్బులు కాలిపోయాయి. గ్యాస్ సిలిండర్ మూడు ఇళ్లలో అన్ని సామాన్లు తగలబడిపోయాయి. బాధితులు చెట్ల కింద కూర్చొని రోదిస్తున్న సమయంలో సిపిఐ నాయకులకు తెలిసిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి, ఆ మూడు కుటుంబాల వారికి దుస్తులు, చీరలు, బియ్యం, సరుకులు కూరగాయలు సహాయముగా అందించి వారిని ఓదార్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారులకు తెలియజేస్తామని, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకి కూడా ఈ విషయాన్ని తెలియజేసి ప్రభుత్వ సహాయాన్ని అందించి బాధితులకు గృహములు నిర్మించుకొనుటకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వానికి తెలియజేస్తామని బాధితులకు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాజీ వైస్ ఛైర్మన్ సంద్రపాటి సైదా, రాయబారం వందనం, ఎ. పవన్ కుమార్, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్, కే మల్లికార్జున, జల్లి వెంకటేశ్వర్లు, సోడాల సాంబయ్య నల్ల పోతుల శ్రీను బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మార్చి 25)

విద్యుత్ శాఖ అమలు చేస్తున్న రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలక్ట్రికల్ దర్శి ఈఈపి శ్రీనివాసరావు ప్రకటనలో కోరారు. మార్చి 1 నుంచి జూన్ 30వ తేదీ వరకు ఈ రాయితీ పథకం అమలులో ఉంటుందని తెలిపారు. గృహ వినియోగదారులు పెరిగిన వినియోగానికి అనుగుణంగా ప్రస్తుతం కనెక్ట్ చేయబడిన లోడు ప్రకారం క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. అనంతరం వారికి 50 శాతం సబ్సిడీ అందుతుందన్నారు. కిలోవాట్ విద్యుత్ వాడుకున్న వినియోగదారులు రూ.2,250లు రుసుం చెల్లించాల్సి ఉండగా సబ్సిడీ పోను 1250 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈఈ హరిబాబు, ఏఈ సుబ్బారెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్లు అంకయ్య, మురళీకృష్ణ, లైన్ మాన్ రమణారెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, జేఎల్ఎంలు బాల గురవయ్య, హనుమారెడ్డి, చిన్నయ్య పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## మేయర్ స్రవంతి జయవర్ధన్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 25)



నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు చేపట్టమని నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలో సిపిఐ(ఎం) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలియజేశారు. సిపిఎం పార్టీ నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలోని బృందం నగరపాలక సంస్థ కార్యాలయం మేయర్ చాంబర్లో మేయర్‌ను కలుసుకొని మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తమ దృష్టికి తెచ్చిన ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. సిపిఎం పార్టీ నగర కమిటీ అందజేసిన సమస్యల వివరాలు ఇలా ఉన్నాయి. సిపిఎం నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో "ప్రజా చైతన్య యాత్రలు" పేరుతో అన్ని వార్డులలో పర్యటించి ప్రజలను కలవడం జరిగింది. ఈ సందర్భంగా అనేక సమస్యలు మా దృష్టికి వచ్చాయి. కూటమి ప్రభుత్వం చేసిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇచ్చిన అన్నీ హామీలను తక్షణమే అనులు చేయాలి. పెంచిన కరెంట్ చార్జీలను వెంటనే తగ్గించాలి. ట్రూలప్ చార్జీలు, ఇందన సర్దుబాటు చార్జీలు, సర్వీసు చార్జీలు మొదలైన అదనపు భారాలను ప్రభుత్వమే భరించాలి. స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలను ఆపాలి. నెల్లూరు నగరంలో సామాన్య, మధ్య తరగతి ప్రాంతాలలోని ఇళ్ళకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలి. అన్నీ ఇళ్ళకు, స్థలాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కలిగిన పట్టాలు ఇవ్వాలి. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ళస్థలాలు, హౌసింగ్ ఇళ్ళు వెంటనే మంజూరు చేయాలి. నెల్లూరు నగరంలో క్రమబద్ధీకరణ పేరుతో ఇంటిపన్నులు భారీగా పెంచుతున్న చర్యలను ఆపాలి. ఇంటిపన్నులు, కొళాయిల పన్నులు బలవంతపు వసూళ్ళను ఆపాలి. ఇంటిపన్నుపై వడ్డీని మాఫీ చేయాలి. జలజీవన్ మిషన్ క్రింద ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా సురక్షిత నీటిని ఉచితంగా సరఫరా చేయాలి. నెల్లూరు నగరంలో అపరిమితంగా వేలల్లో విధిస్తున్న కొళాయి పన్నులు రద్దు చేయాలి. స్కవర్ పాయింట్ల ద్వారా క్రమం తప్పకుండా పైపు లైన్లను శుభ్రపరచాలి. వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలి. నేషనల్ హైవే నుండి నగరంలోనికి వచ్చే లింకురోడ్ సెంటర్లు (భగత్సింగ్ కాలనీ, మైపాడు రోడ్డు, రాయపుపాలెం, ఎన్టీఆర్ నగర్, శ్రీ వేణుగోపాలస్వామి కాలేజ్, చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు జంక్షన్) హైవే క్రాసింగ్ చేయుటకు అండర్పాస్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి. ప్రజల ప్రాణాలను కాపాడాలి.. జనార్ధనరెడ్డి కాలనీలోని టిడ్కో అపార్ట్మెంట్లలో మౌలిక సదుపాయాలైన మంచినీటి సరఫరా, పారిశుధ్యం, డ్రైనేజి, వీధిలైట్లు సమస్యలు పరిష్కారించాలి. టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులకు తక్షణమే ఇళ్ళను స్వాధీనం చేయాలి. జనార్ధన్రెడ్డి కాలనీ వద్ద ఏర్పాటుచేసిన జగనన్న లేఔట్లో నాసిరకంగా నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు హౌసింగ్ రుణాన్ని మంజూరు చేయాలి. నెల్లూరు నగరంలో ప్రధాన డ్రైనేజి కాలువల పూడిక తీయాలి. అన్ని ప్రాంతాలలో బేటెక్స్ ఆయిల్ స్ప్రే చేయాలి. ఫాగింగ్ చేయాలి. ఆయిలా బ్ల్స్ వేయాలి. బ్లీచింగ్ చల్లాలి. దోమల నివారణా చర్యలు ప్రణాళికా బద్ధంగా చేపట్టాలి. పెరిగిన నగర జనాభా విస్తీర్ణంకు అనుగుణంగా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలి. పనిముట్లు ఇవ్వాలి. గ్లాజులు, బూట్లు, యూనిఫారం ఇవ్వాలి. మునిసిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి.



# ఆస్థి పన్నుపై అపరాధ రుసుము 50శాతం మినహాయింపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 25)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న ఆస్థిపన్నుపై అపరాధ రుసుము 50శాతం మినహాయింపును ఇవ్వడం జరిగిందని ఒంగోలు నగర కమిషనర్ కె వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్థిపన్ను బకాయి ఉన్న యజమానులు ఈ సదవకాశమును ఉపయోగించుకొని మీకు దగ్గరలోని సచివాలయము నందు గానీ లేదా మునిసిపల్ కార్యాలయం నందు గల కౌంటర్లో ఏక మొత్తముగా ఈనెల 31 లోపు చెల్లిస్తే ఆస్థిపన్నుపై అపరాధ రుసుములో 50% మినహాయింపుతో చెల్లించవచ్చున్నారు. ఈ సదవకాశమును ఉపయోగించుకొని ఆస్థిపన్ను బకాయిదారులు అందరూ వెంటనే బకాయి పన్నులు చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న 50శాతం మినహాయింపు ను సద్వినియోగం చేసుకుని నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ తెలిపారు.

# పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నేరం చేసే ముందు ఒక క్షణం ఆలోచించాలి

## ఎస్ఐ నరసింహారావు






(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 25)

పోక్సో చట్టంపై అందరూ అవగాహన కలిగివుండాలని, పిల్లలపై వేధింపులు క్షమించరాని నేరమని ఎస్.ఐ నరసింహారావు వ్యాఖ్యనించారు. మంగళవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఎంఈఓ మాల్యాద్రి అధ్యక్షతన మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధనోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై ప్రధానోపాధ్యాయులకు అవగాన కలిగించారు. పోక్సో చట్టం ప్రకారం లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని,ఉద్యోగాన్ని సైతం కోల్పోవాల్సి ఉంటుందని అన్నారు. 18ఏళ్ల లోపు వయసు గల పిల్లలపై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగ పడుతుందనీ, సెక్షన్ల వారీగా చట్టాల తీవ్రతను వివరించి అవగాహన కలిగించారు.నేరం చేయడం, నేరస్థులకు సహకరించడం కూడా శిక్షార్హమేనని,పాఠశాల స్థాయిలో నేరాల పట్ల అప్రమత్త అవసరమని,విద్యార్థులలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన కలిగించాలాన్నారు. క్షణికానందం కోసం తప్పులు చేస్తే శిక్షలు తప్పవని,ఎవరైనా నేరం చేసేముందు ఒక్కక్షణం సంబంధిత చట్టాలను గుర్తుతెచ్చుకోవాలని హెచ్చరికలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు బి.మాల్యాద్రి, టి.శ్రీనివాసులు, సీఆర్పీలు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం




**మాట ఇచ్చినట్టుగానే మంచి పాలన అందిస్తున్నాం**
**15శాతం వృద్ధితోనే స్వర్ణాంధ్ర-2047 సాధ్యం**
**ప్రతి అధికారి ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి**
**గౌరవభావంతో సంక్షేమ పథకాలు అందించండి**
**ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్**
**వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 25)**

జిల్లాల కలెక్టర్ల తొలిరోజు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే దానిని నిలబెట్టుకునేందుకు ఈ 9 నెలల పాలనలో కృషి చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు తమ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, జరిగిన నష్టాన్ని రాష్ట్రం అధిగమించి అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మొదటిరోజు కలెక్టర్ల సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి... రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనే దానిపై యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వతంగా చూపిస్తాయని కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు.

**ప్రజా సంక్షేమం మీ బాధ్యత....** సంక్షేమం ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం చివరిస్థాయి వరకు చేరాలి. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను దానం చేసినట్లు కాకుండా గౌరవభావంతో ఇవ్వాలి. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనిని మేము సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22 సేవల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి.

**డీఎస్సీ మెగా నోటిఫికేషన్....** ఏప్రిల్ మొదటి వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసామన్నారు. పగడ్బంధీగా మెగా డీఎస్సీ నిర్వహించాలి. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే దస్త్రంపైనే మొదటి సంతకం చేశాం. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో ఒకేసారి 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. 80 శాతం ఉపాధ్యాయులను మా హయాంలోనే నియమించాం.

**విజన్ మనకు ఒక డైరెక్షన్....** స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్‌లో 10 సూత్రాలు పొందుపరిచాం. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు ఉండాల్సిందే. జిల్లాలో విజన్ ఎక్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కలెక్టర్ ఉంటారు. నియోజవకర్గాలకు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ఉంటారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవ్వాలి. పర్యావరణ, ఇతర అనుమతులకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి. పాలనకు ప్రజామోదం ఉండాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అయింది. ఈ 9 నెలల్లో 3వ సారి కలెక్టర్లతో సమావేశం నిర్వహించుకుంటున్నాం. ప్రతి త్రైమాసికానికి ఒక సమావేశం పెట్టుకుని రాబోయే 3 నెలలు ఏం చేయాలో యాక్షన్ ప్లాన్ రూపొందించుకుంటున్నాం. అధికార యంత్రాంగం ప్రజలకు ఆమోదయోగ్యమైన పాలన అందించడానికి మీరు ప్రయత్నించాలి. గత ఐదేళ్లు రాష్ట్రంలో విధ్వంసమే జరిగింది. దీంతో ప్రజల్లో తీవ్రమైన అసహనం వ్యక్తమైంది. ఎన్నికల్లో కూటమికి 93 శాతం స్ట్రైక్‌రేట్ వచ్చింది. దీనికి కారణం విధ్వంస పాలనను ప్రజలు ఆమోదించలేదు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆశలు కూడా ఎక్కువగానే పెట్టుకున్నారు.

**ఆదాయంతోనే సంక్షేమం సాధ్యం...** సంక్షేమం, అభివృద్ధి, స్వపరిపాలన అనే మూల స్తంభాలపైనే సుపరిపాలన ఆధార ఉంటుంది. పేదరికం పోయి ప్రజలు సంతోషంగా ఉండాలంటే సంక్షేమ కార్యక్రమాల అమలు తప్పనిసరి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే తగినంత ఆదాయం రావాలి. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే స్థిరంగా కొనసాగవు. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేసింది. ఆ అప్పులు తీర్చాలి, వాటికి వడ్డీలు కట్టాలి.

**చాలా హామీలు నెరవేర్చాం....** అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫించన్‌లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.200 ఉన్న పింఛన్‌ను 2014లో రూ.2 వేలు చేశాం. ఇప్పుడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైనవారికి మానవతా దృక్పదంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియజేయాలి. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

**అన్నా క్యాంటీన్‌లు సందర్శించండి...** రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడానికి 204 అన్నా క్యాంటీన్‌లు నెలకొల్పాం. కలెక్టర్‌లు కూడా అన్నా క్యాంటీన్‌లను సందర్శించాలి. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నాం. ఇచ్చినమాట ప్రకారం చెత్త పన్ను, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. గీత కార్మికులకు మద్యం షాపులు 10 శాతం కేటాయించాం. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేశాం. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా



అందిస్తున్నాం. బీసీ, ఎస్సీలకు ఇంటి నిర్మాణానికి రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నాం. ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగిలి ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ జాగ్రత్తలు సూచించాలి. ఎక్కడా తాగునీరు లేదనే మాట రాకూడదు.

**2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి....** పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతి రాజధాని పనులు కూడా చేపట్టాం. ప్రపంచబ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సాయం తీసుకుంటున్నాం. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌గా అమరావతి అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలూ భాగస్వాములయ్యేలా చర్యలు ఉండాలి. నక్కపల్లి స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. అమరావతి రాజధానికి కొత్త రైల్వేలైన్‌తో పాటు, విశాఖ రైల్వేజోన్ సాధించాం.

**ప్రయాణం సాఫీగా సాగేలా రోడ్లు....** గత ప్రభుత్వం రోడ్ల మరమ్మతులను పట్టించుకోలేదు. ఎక్కడ చూసినా గోతులే ఉన్నాయి. అందుకే రూ.861 కోట్లతో 20 వేల కి.మీ మేర గుంతలు పూడ్చివేస్తున్నాం. దాదాపు 95 శాతం మేర పనులు పూర్తయ్యాయి. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునేవారికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సీడీ ఇస్తున్నాయి. రాష్ట్రంలో 20 లక్షల సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యా వ్యవస్థను ప్రక్షాళను చేశాం. రూ.4 వేల కోట్లతో 40 వేల పనులను పల్లె పండుగ కార్యక్రమం కింద ప్రారంభించాం. వాటర్ మేనేజ్మెంట్‌పై దృష్టి పెట్టాలి. మే నెలలో తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు అందిస్తాం. స్కూళ్లు తెరిచేలోపు అమ్మఒడి అందజేస్తాం. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20వేలు అందిస్తాం.

**జీఎస్డీపీ పెరుగుదల తప్పనిసరి....** విజన్ అమల్లో రాజకీయ ఒత్తిడిలు తలెత్తకుండా జిల్లాలకు స్థానికేతర అధికారులను జిల్లా ప్లానింగ్ బోర్డు ఛైర్మన్‌గా నియమించాం. జిల్లాల్లో సంపద సృష్టికి ఏం చేయగలుగుతారో ఆలోచించాలి. జీఎస్డీపీ పెరుగుదల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి, ప్రభుత్వ ఆదాయం పెరుగుతంది, తద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు. రూ.3.27 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపట్టాం. వచ్చే ఏడాదికి 15 శాతం తగ్గకుండా జీఎస్డీపీ సాధించేలా కలెక్టర్‌లు కృషిచేయాలి. 2014-19 మధ్య 13.5 శాతం గ్రోత్ రేట్ ఉంటే 2019-24 మధ్య 10.32 శాతానికి తగ్గింది. 2024-25 మధ్య 12.02 గ్రోత్‌రేట్ సాధించాం. 1 శాతం గ్రోత్ రేట్ పెరిగితే రూ.15 వేల కోట్ల ఆదాయం వస్తుంది. 2047 నాటికి రూ.54.60 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాం. తలసరి ఆదాయం 2023-24 మధ్య రూ.2.66 లక్షల ఉంటే, 2024-25 మధ్య రూ.2.98 లక్షలకు పెరిగింది. స్వర్ణాంధ్ర విజన్‌లో రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది మన సంకల్పం.

**వ్యవసాయరంగంపైనా దృష్టి పెట్టాలి....** ఏపీ అంటే ఒకప్పుడు అన్నపూర్ణగా పేరుంది. జిల్లాల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపైన దృష్టి పెట్టాలి. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులు రావాలి. హార్టికల్చర్‌కు సీమలో మంచి అవకాశాలు ఉన్నాయి. సీమలో ఇప్పుడు డెల్టా కంటే మంచి ఆదాయం వస్తోంది. అనంతపురం ఒకప్పుడు కరువు జిల్లాగా మారుతుంది అనుకున్నాం... కానీ హార్టికల్చర్, పరిశ్రమల రాకతో రాష్ట్రంలో 5వ ఆర్థిక వ్యవస్థగా మారింది. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ ఎనర్జీ పరిశ్రమలు వస్తున్నాయి. రాబోయే 5 ఏళ్లలో గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు సాధించేలా ముందుకెళ్తున్నాం. పర్యాటకంలో 20 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పెట్టుకున్నాం.

**బకాయిలు అన్నీ వసూలు చేయాలి....** జీఎస్టీపై సమీక్షలు చేసి బకాయిలు వసూలు చేయాలి. పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా ఉండాలి. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను కూడా ప్రక్షాళన చేస్తాం. మున్సిపల్ శాఖలో ఫిర్యాదుల రాకుండా ఉన్నప్పుడే బాగా పనిచేసినట్లు భావిస్తాం. శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దు. గంజాయి సరఫరా చేసి, రౌడీయిజం చేసేవారి పట్ల ఉక్కుపాదం మోపండి. శాంతిభద్రతల పరిరక్షణకు కలెక్టర్లు జిల్లా ఎస్పీలతో కలిసి పనిచేయాలి

## జిల్లాలో 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**రైతుల ఖాతాలకు రూ.96.61 కోట్లు నగదు జమ**
**జాయింట్ కలెక్టర్ కార్తీక్**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 25)**

నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం 3 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటివరకు 96.61 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించినట్లు జేసి తెలిపారు. రైతులందరూ కూడా దళారుల మాటలు విని తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. దళారులకు విక్రయిస్తే ధాన్యం డబ్బులు కూడా చాలా ఆలస్యంగా వస్తాయని, ప్రభుత్వానికి విక్రయిస్తే మద్దతు ధర లభించడంతో పాటు రెండు రోజుల్లోనే డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు.

## ప్రాథమిక వైద్యశాలను సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుజనా

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 25)**

స్థానిక ప్రాథమిక వైద్యశాలను మంగళవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుజన సందర్శించి రికార్డు ఫైళ్లను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని,



గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ,గర్భిణులకు తగిన సూచనలు ఇచ్చి వారిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, క్షయ రోగులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించి తగు సూచనలు ఇవ్వాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రవికిరణ్, హుమేర, మల్లికార్జునరావు, ప్రాథమిక వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ స్వర్ణ గీతకు శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 25)**

ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన డాక్టర్ స్వర్ణ గీతను పలువురు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఆమె నివాసంలో పలువురు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పొదిలి షిరిడి సాయిబాబా సేవా సంఘం కమిటీ సభ్యులు కలువా వెంకట సత్యనారాయణ, సామి రాజా, విశ్వనాథపురం సీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాణ ధర్మకర్త పోలిరెడ్డి, పొదిలి చిన్న చెరువు ప్రెసిడెంట్ చాగంటి వెంకట్రావు, 240 బూత్ కన్వీనర్ కాటూరి హనుమంతరావు, దంతులూరి వెంకట్రావు, కంచర్ల శ్రీను, పొదిలి పట్టణ బిజెపి పార్టీ సభ్యులు, తదితరులు ఉన్నారు.



## కుటుంబ సాధికార సారథుల ఏర్పాటు వేగంగా పూర్తి కావాలి

**కుటుంబ సాధికార సారథుల ఎంపిక పై నాయకులకు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు దిశానిర్దేశం**






**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 25)**

వినుకొండ నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథుల ఏర్పాటును వేగంగా పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. ఆ మేరకు పార్టీ నాయకులు, శ్రేణులంతా కుటుంబ సాధికార సారథుల కార్యక్రమాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులకు అదే గీటురాయిగా ఉంటుందని గుర్తించి ప్రాధన్యాతాంశంగా సమష్టిగా పనిచేయాలని సూచించారు. మంగళవారం ఈమేరకు వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఐదు మండలాల నాయుకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు చీఫ్ విప్ జీవీ. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక పై ప్రతిఒక్కరికి ఏ పదవికైనా కేఎస్ఎస్‌లో నమోదై ఉండడం తప్పనిసరి అని, కేఎస్ఎస్‌లుగా నియామకం పొందేవారు తప్పనిసరిగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొంది ఉండాలన్నారు. ఈ కొత్త వ్యవస్థలో ప్రతి 60 ఓటర్లకు సాధికార సారథులు ఇన్‌ఛార్జులుగా ఉంటారని తెలిపారు. సాధికార సారథులుగా మహిళలకూ సమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక పురుషుడు, ఒక మహిళ ఇన్‌ఛార్జులుగా ఉండాలని అన్నారు. ఈ జాబితాలు పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయానికి పంపించాల్సి ఉంటుందని అన్నారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు పోషణ బి-పడాయి బిపై శిక్షణ



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 25)**

మండలంలోని ముండ్లమూరి వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన పోషణ బి -పడాయి బి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సున్నా నుండి మూడు సంవత్సరాల పిల్లలలో వారి యొక్క అభివృద్ధి మైలురాయలను గమనించడానికి నవ చేతన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, నూతన విద్యా విధానం 2020 సంవత్సరం పాఠ్య ప్రణాళికలో నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా నవచేతన కార్యక్రమం అనేది పిల్లల అభివృద్ధి మైలురాళ్లను గమనించి ప్రతినెల నిర్వహించే కార్యక్రమాలలో పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడి కార్యకర్తలు పిల్లల గురించి తగిన శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. ఆదర్శ శీల కార్యక్రమం ద్వారా మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలలో ఉన్న దివ్యాంగులను ప్రోటోకాల్ పాటించి ఈ వయసు పిల్లలను అంగన్వాడీ కేంద్రంలోని ప్రీస్కూల్ కార్యక్రమాల ద్వారా నాణ్యత సమగ్ర తోడ్పడేలా ఐదు రకాల అభివృద్ధి కార్యక్రమాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుందుర్తి రవి తల్లి వర్ధంతి సందర్భంగా అన్నదానం




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 25)**

బిట్రగుంట రైల్వే ఏఎస్ఎం కుందుర్తి రవి తల్లి నీలవేణి 23 వర్ధంతి సందర్భంగా ముంగుమూరు ఆదరణ కేంద్రం సభ్యులకు వ్యాధి గ్రస్తులకు హైవే మీద పేద పజలకు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో బీఎంఆర్ యువసేన అధ్యక్షుడు సమీఉల్లా మాట్లాతు రవి వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లంగా చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదరణ కేంద్ర డైరెక్టర్ కంటే పల్లి భవాని , కుందుర్తి రవి కుటుంబ సభ్యులు భార్య కుమారి రాధ మైత్రియి, చెల్లెలు-బావలు సురేఖ బొడ్డు శ్రీనివాసులు (రైల్వే ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బిట్రగుంట) పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## రైతులు భూసార పరీక్షలు చేయించాలి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 25)

మండలంలో సూదనగుంట, తుమ్మగుంట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులు వేసవికాలంలో చేయవలసిన వ్యవసాయ పనుల గురించి మండల వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ చర్చించారు. ముఖ్యంగా రైతులు భూసార పరీక్షలకు సిద్ధం కావాలని, భూమిలో ఎక్కువగా సేంద్రియ ఎరువులు వేయాలని అలానే భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయన ఎరువులు వాడాలని తెలపడమైనది. భూసారం పెంపొందించుటకు పచ్చి రొట్టె ఎరువులు ఎక్కువగా వేయాలని తెలిపారు. అలానే కందుల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని రైతులు కందుల మద్దతు ధరకు మాత్రమే అమ్మాలని కోరారు. ప్రతి రైతు ప్రభుత్వం చేపట్టిన విశిష్ట గుర్తింపు సంఖ్యని పొందాలని కోరారు.

## కంది కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలి

### మండల వ్యవసాయ అధికారిణి కె నీరజ




(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 25)

మండల కేంద్రమైన త్రిపురాంతకం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో, మండల వ్యవసాయ అధికారిణి కె.నీరజ పర్యవేక్షణలో కందులు కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ కంది పండించిన రైతులు ఎవ్వరూ కూడా బయట తక్కువ ధరకి అమ్ముకొని నష్టపోవద్దని, ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ప్రభుత్వం వారు ఒక క్వింటా కందులకు రూ.7550ల మద్దతు ధరను ప్రకటించారాని తెలియజేశారు. అలాగే కొనుగోలు కేంద్రంలో కందులు అమ్ముకోదలచిన రైతులు తాము పండించిన కందిలో తేమశాతం 12 శాతం , మట్టి పదార్థాలు 2 శాతం , కల్తీ గింజలు 3 శాతం , పాక్షికంగా దెబ్బతిన్న రంగు మారిన గింజలు 4 శాతం , మరియు పురుగు పట్టిన గింజలు 4 శాతం కంటే తక్కువ ఉండి, ప్రభుత్వం వారి ప్రామాణికాలకు లోబడి ఉండాలని సూచించారు. అనంతరం త్రిపురాంతకం గ్రామంలో " పొలం పిలుస్తోంది " కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా క్షేత్రస్థాయిలో మినుము పంటను పరిశీలించడం జరిగింది. రైతులందరు కిచెన్ గార్డెన్ మరియు మిద్దె తోటల పెంపకం పై మక్కువ పెంచుకొని వాటిని ఏర్పాటు చేసుకోవాలి కోరారు. అలాగే రైతులు ఇంకా ఎవరైనా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోనట్లు అయితే ఈ నెల చివరిలోగా తప్పకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.

## దివ్యాంగులకు గొడుగుల పంపిణీ చేసిన బండ్రెడ్డి రజని



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 25)

పట్టణంలోని స్థానిక సోమేశ్వర స్వామి దేవస్థానంలో బండ్రెడ్డి రజని దివ్యాంగులకు శాలువాలు కప్పి సన్మానించారు. దివ్యాంగులు ఎండ తీవ్రతను తట్టుకోవడానికి గొడుగులు అందజేశారు. అనంతరం దివ్యాంగుల నాయకుడు గోగన అది శేషుకు పట్టు వస్త్రాలు అందించారు. దివ్యాంగులు వేసవిలో అవసరమైతేనే బయటకు రావాలని, మంచినీరు, ఓఆర్ఎస్ ద్రవాలు, కొబ్బరి నీరు, మజ్జిగ, నిమ్మరసం లాంటివి ఎక్కువ తీసుకుని జాగ్రత్తగా ఉండాలని రజని దివ్యాంగులకు వివరించారు.



# పంచాయతీ కార్యాలయంలో సోషల్ ఆడిట్ గ్రామ సభ

**ఏపీవో ఎస్ కే అబ్దుల్లా**
**ఉపాధి హామీ పనుల్లో 2023 - 24 సంవత్సరానికి గాను**
**సుమారు రూ.40 నుండి రూ.50 లక్షల మేర తేడా ఉన్నట్లు**
**ఆడిటింగ్ సిబ్బంది అంచనా**



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 25)

మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఏపీవో ఎస్.కె అబ్దుల్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సామాజిక గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు గ్రామపంచాయతీ పరిధిలో2023- 24 ఉపాధి హామీ పనులు ఎక్కడెక్కడ పనిచేశారో ఆడిటింగ్ చేయగా వారికి సంబంధించిన వివరాలు: సీతమ్మ వరవ ఎమ్ఐ ట్యాంకు రాజుపాలెం పెద్ద చెరువు ప్రదేశం నందు 17 -5 -2003 నుండి 11 -6-2023 నాలుగు వారాలు 33 13 మంది పని చేయగా 4921 మీటర్లకు గాను 9 లక్షల 55 వేల 150 రూపాయలు పేమెంటు చెల్లించడం జరిగింది. పని జరిగే ప్రదేశానికి క్షేత్రస్థాయిలో వెళ్లి భౌతికంగా పరిశీలించడం జరిగింది. చెరువులో నీరు ఉండడం వలన కొలతల తీయటం సాధ్య పడలేదు కనుక ఎమ్ఐ రాజుపాలెంలో ప్రస్తుతం ఎస్టిమేషన్ 17 కన్నా ఉన్న టాక్స్ కంటే 1081 తుని మీటర్ల కు1,96,605 రూపాయలు అదనంగా పేమెంట్ ఇవ్వడం జరిగింది. ఇందులో 6 టాస్కులు ఉంటాయని



ఇందులో పని చేసింది రెండు టాస్కులు, రెండు టాస్కులకు ఇచ్చే పేమెంట్ కన్నా అదనంగా పేమెంటు ఇవ్వడం జరిగిందనీ తెలియజేశారు. రాజుపాలెం చెరువు పని ప్రదేశం నందు లక్ష 52 వేల 331 రూపాయలు అదనంగా పేమెంటు చెల్లించారు. రాజుపాలెం చెరువు పని ప్రదేశం నందు రెండు లక్షల 80 వేల 964 రూపాయలు అదనంగా చెల్లించారు. రాజుపాలెం పెద్ద చెరువు పని ప్రదేశం నందు లక్ష అయిదు వేల 610 రూపాయలు అదనంగా చెల్లించారు రాజుపాలెం చెరువు పని ప్రదేశం నందు లక్ష 16 వేల 394, 1,53 వేల 897, రెండు లక్షల 27 వేల 964, రెండు లక్షల నాలుగువేల 511, బసిరెడ్డి గుంట 79 వేల 528, పిల్లగానిగుంట 73 వేల 328 లు చెల్లించడం జరిగింది. ఉపాధి హామీ పనుల వేతనాలకు సంబంధించి సుమారు 40 నుంచి 50 లక్షల రూపాయలు మధ్య తేడా ఉందని అంచనా దీనిపై ప్రొసిడింగ్ అధికారి తుది నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ విషయం ఏపీవో ఎస్ కె. అబ్దుల్లా మాట్లాడుతూ గత నాలుగు ఐదు రోజుల నుండి ఉలవపాడు గ్రామ పంచాయతీ పరిధిలో 2023- 24 ఉపాధి హామీ కూలీలు ఎక్కడెక్కడ పని చేశారు . వాటికి సంబంధించిన వివరాలు ఈ ప్రజా వేదిక ద్వారా తెలియజేయడం జరిగింది. వీటికి సంబంధించిన లోటుపాట్లు గురించి ఏప్రిల్ 2 తేదీన ఎంపీడీవో ఆఫీస్‌లో జరిగే మండల ప్రజా వేదికలో ఈ విషయం గురించి తుది నిర్ణయం పిడి తీసుకుంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆడిటింగ్ సిబ్బంది, టిడిపి నాయకులు రాచగల్లు శివయ్య, కొండప నాయుడు, చింతల సింగయ్య, ఎంపీటీసీ దార్ల ఎలమందమ్మ, వార్డ్ మెంబర్స్ టి. మాల్యాద్రి, బి, శివ ప్రసాద్, భీమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు,మేట్‌లు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తం



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 25)

బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం వ్యాప్తంగా అర్హులైన 5 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను పిట్టలవానిపాలెం మండల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఐదు మంది లబ్ధిదారులయిన మహమ్మద్ ముజాహిద్ బేగం రూ.3,00,000, ఇంటూరి నాగలక్ష్మి రూ.1,81,877, అక్కల సీతామహాలక్ష్మి రూ.51,310, కేసన వెంకటేశ్వర్లు రూ.21,500, ముసలారెడ్డి రూ.15,000 లకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందించకుండా పేదల ప్రాణాలతో చెలగాటం ఆడింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓవైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోంది. ఇది పేదల ప్రభుత్వం వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.

## వైసిపి నాయకులు మున్వర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 25)

నెల్లూరు ఆచారి వీధిలో ఇఫ్తార్ విందు కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మున్వర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి స్వీకరించారు. అనంతరం పలువురు ముస్లిం నేతలను చంద్రశేఖర్‌రెడ్డి ఆప్యాయంగా పలకరించి రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కరిముల్లా, వేలూరు ఉమా మహేష్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు హంజా హుస్సేన్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, మాజీ ఏఎంసీ చైర్మన్ పెర్నెటి కోటేశ్వరరెడ్డి, జిల్లా యాక్టివిటీ కార్యదర్శి జహీద్, నేతలు యస్థాని, మహబూబ్ బాషా, అలీమ్, కందుకూరు రమేష్, కిషన్, పెంచలయ్య, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.






## 50% వడ్డీ మాఫీతో ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 25)

ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు వున్న వడ్డీ నుండి 50% వడ్డీ మాఫీ చేసి ఉన్నారు. ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు పాత బకాయిలతో కలిపి 2024 -25 సంవత్సరం వరకు ఏకమొత్తంలో ఒకేసారి చెల్లించిన వారి ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులపై ఉన్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీని తగ్గించబడు తుందన్నారు. పట్టణ ప్రజలు ఈ సువర్ణ అవకాశమును సద్వినియోగం చేసుకొని మీ మీ ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించి 50% వడ్డీ మినహాయింపు పొందాలన్నారు. ఈ అవకాశం తేదీ ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే కలదన్నారు. అలాగే పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆదివారము, పండుగ సెలవు దినములలో కూడా ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నులు కట్టించుకునేందుకు కౌంటర్ తెరిచి ఉంచబడుతుందన్నారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రతిపక్ష పార్టీ నాయకులే అధికార పార్టీ లక్ష్యం

**అక్రమ కేసులు బనాయించి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు**
**వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 25)

ప్రతిపక్ష పార్టీ నాయకులే లక్ష్యంగా అధికార పార్టీ అక్రమ కేసులు బనాయించి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. అక్రమ కేసుల నేపథ్యంలో ఒంగోలులోని జిల్లా కారాగారంలో ఉన్న త్రిపురాంతకం ఎంపీటీసీ ఆంజనేయ రెడ్డిని ములాఖాత్‌లో తన తల్లి జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో ఎంపీపీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎంపీపీ పదవికి ఆంజనేయరెడ్డి అడ్డుపడుతున్నాడని అతనిపై పోలీసులను అడ్డుపెట్టుకొని అధికార పార్టీ నాయకులు అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. తమ పార్టీకి చెందిన 18 మంది ఎంపీటీసీలు ఉంటే ఎంపీపీ పదవి తెలుగుదేశం పార్టీకి ఎలా వస్తుందని శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. అధికార పార్టీ వారికి ధైర్యం ఉంటే ఎన్నికల్లో గెలవాలని ఆయన సవాల్ విసిరారు. జరిగిన విషయాన్ని తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఆంజనేయ రెడ్డి కుటుంబానికి వైసిపి పార్టీ పూర్తి అండగా ఉంటుందని బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## నేడు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సత్కార సభ

**కోటంరెడ్డి సోదరుల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**
**నాలుగు గుర్రాల రథంతో పాటు**
**వందలాదిమంది యువత మోటార్ సైకిల్ ర్యాలీ**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 25)

రెండోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర సన్మాన సభను నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం సాయంత్రం పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఈ సన్మాన సభకు సంబంధించి ఇప్పటికే పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. మినీ బైపాస్ పాటు స్థానిక మాగుంట లేఔట్‌లో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, హోర్డింగులు స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు మాగుంట లేఔట్‌లోని బీదా రవిచంద్ర నివాసం నుంచి ఆయనను సాదరంగా తోడ్కొని నాలుగు గుర్రాల రథంలో వందలాదిమంది యువత మోటార్ సైకిల్ ర్యాలీతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం వరకు ఈ ప్రదర్శన సాగనుంది. సాయంత్రం నాలుగున్నర గంటలకు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రవిచంద్ర సన్మాన సత్కార సభ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఇప్పటికే దీనికి సంబంధించి రూరల్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కష్టం చేసిన బీదా రవిచంద్రను సన్మానించుకోవాలన్న లక్ష్యంతో కోటంరెడ్డి సోదరులు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు.

# విశ్వబ్రాహ్మణ కాలనీ వద్ద పారిశుధ్య పనులను పరిశీలించిన బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 25)

బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో ఉదయం మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి పర్యటించారు. జిబిసి రోడ్డు, విశ్వబ్రాహ్మణ కాలనీ వద్ద పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షించారు. పారిశుధ్య కార్మికులతో నేరుగా మాట్లాడి రోజు వారి వార్డుల నందు నిర్వహిస్తున్న పారిశుధ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్డులలో తప్పనిసరిగా డ్రైనేజీలను శుభ్రపరచాలన్నారు. రోడ్ల మార్జిన్ నందు పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. దోమలు బెడద ఎక్కువగా ఉన్నందున ప్రతిరోజు తప్పనిసరిగా ఫాగ్గింగ్ నిర్వహించాలన్నారు. అనంతరం జమ్ములపాలెం రోడ్డు, హెూసన్నా మందిర్ పక్క రోడ్డు నందు ప్రత్యేక పారిశుధ్య సిబ్బంది ద్వారా చేపడుతున్న డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ పరిశీలించిన ఆయన క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ క్యాంటీన్ పరిసరాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. వారి వెంట మున్సిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.









## కుప్పారెడ్డిపాలెంలో సిసి రోడ్డు నిర్మాణం రూ.7 లక్షలతో నిర్మాణం



(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, మార్చి 25)

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం ఏకొల్లు గ్రామపంచాయతీ కొప్పారెడ్డిపాలెం నందు ఏడు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం జరింగింది. 10 లక్షల 10 వేల రూపాయలతో 4గోశాల షెడ్డులను గౌరవ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రారంభించారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, దొరవారిసత్రం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు, ముప్పాళ శ్రీహరి రెడ్డి, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం వేడుకలు

(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, మార్చి 25)

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం నెలబల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహెూత్సవము అనగా 25-3-2025 మంగళవారం చాటింపు ఈ నెల26వ తేదీ బుధవారం అమ్మవారి ఊరేగింపు,ఎ సాంస్కృతి కార్యక్రమాలు ఈ నెల 27వ తేదీ ముత్యాలమ్మ వారి ఊరేగింపు , గంగ పెట్టితో అమ్మవారి ఊరేగింపు, శ్రీశ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం నెలబల్లి గ్రామ ప్రజలు,కార్య నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

## బెట్టింగ్స్‌తో మీ జీవితాలను నాశనం చేసుకోవద్దు

ఎస్ఐ బి నరసింహారావు

పలు చోట్ల మొబైల్ తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ





(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 25)

ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు కంభం మండలంలోనీ పలు చోట్ల యువత మొబైల్ ఫోన్‌లను తనిఖీ చేసిన ఎస్ఐ బి నరసింహారావు మొబైల్ తనిఖీలు నిర్వహిస్తూ మొబైల్ ఫోన్‌లలో క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల గురించి ఆరాతీశారు. క్రికెట్ బెట్టింగుల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని, బెట్టింగ్ నిర్వాహకులు, పందెపరాయుళ్లపై ప్రత్యేక నిగా ఉందని, క్రికెట్ బెట్టింగులు పాల్పడిన నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని, యువత బెట్టింగ్ జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

### శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 25)

శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేసారు. గాయకురాలు దీప్తి అన్నమయ్య సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులను





అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఇఫ్తార్ విందులు కాదు ముస్లిం మైనార్టీ హక్కులు కాపాడండి

### వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఏపీ అసెంబ్లీలో తీర్మానించండి


### కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, విజయవాడ, మార్చి 25)



దేశంలో 20 శాతం పైగా ఉన్న ముస్లిం మైనార్టీ హక్కులను కాలరాస్తూ గత పది సంవత్సరాలుగా దేశంలో పాలన చేస్తున్న బిజెపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ముస్లిం వ్యతిరేక చర్యలను ఖండించవలసిన సమయం ఆసన్నమైందని పవిత్ర రంజాన్ మాసంలో వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం కాకుండా తిరస్కరించ వలసి ఉన్నదని,అలాగే రాష్ట్ర శాసనసభలో వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని నేడు విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర తన భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి ముస్లింలు పట్ల ప్రేమ చూపిస్తూ మరోపక్క బీజేపీ ప్రవేశపెట్టిన ముస్లిం నల్ల చట్టాలకు జై కొట్టడం ఏ మాత్రం సమర్ధనియం కాదని ఆయన నిశితంగా విమర్శించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆ రాష్ట్ర ముస్లిం సంఘాలు ప్రజాస్వామ్యవాదులు లౌకికవాదులు హాజరుకాకుండా బహిష్కరించాలని అలాగే దేశవ్యాప్తంగా ముస్లిం సోదరులు ప్రజాస్వామ్య వాదులు గత కొంత కాలంగా వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నా, బిజెపి మంకు పట్టుతో ముస్లిం మైనార్టీలపై విద్వేషం వెళ్లగకుతుందని నిశితంగా విమర్శించారు. కోట్లాది రూపాయలు విలువైన వక్ఫ్ ఆస్తులను అంబానీలకు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్ర పన్నుతున్నదాని ఆయన తీవ్రంగా విమర్శించారు. వక్ఫ్ కమిటీలలో అన్య మతస్తులను ఏ విధంగా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. తిరుపతి, శ్రీశైలం, కనకదుర్గమ్మ దేవాలయ పాలకవర్గాలలో అన్యమతస్తులను రాష్ట్ర ప్రభుత్వ నియమిస్తుందా? అని షేక్ సైదా ప్రశ్నించారు. ఇఫ్తార్ విందులను ముస్లిం మైనార్టీ సంఘాలు లౌకికవాదులు ప్రజాస్వామిక వాదులు బహిష్కరించాలని ఆయన కోరారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పక్షాలను కూడగట్టి బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి చేస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ఎండ గట్టు తూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు వెలుపల బయట పెద్ద ఎత్తున పోరాడుతుందని, అలాగే రాష్ట్రంలో వైఎస్ షర్మిల రెడ్డి గారి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్డీఏ కూటమి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తుందని సైదా అన్నారు. రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ అబ్జర్వర్ షేక్ బాజీ మాట్లాడుతూ దేశంలో మోడీ, అమిత్ షా విధ్వంసకర ఆలోచన విధానంతో ముస్లింలను అణగదొక్కేందుకు పెద్ద ఎత్తున కుట్ర పన్నుతున్నారని రాష్ట్రంలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని ఆయన ఎద్దేవా చేశారు వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలని అలాగే రాష్ట్రంలో హజ్ కెళ్లే యాత్రికుల కోసం ఏర్పాటుచేసిన విజయవాడ విమానాశ్రయంలో ఎంబార్కేషన్ సెంటర్ ను ఎత్తివేయడం సమంజసం కాదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ కుర్షిదా , ఏపీ సి సి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఎండీహెచ్ఎస్ బేగ్, ఏఐసీసీ మాజీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్, ఏపీ సీసీ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ అన్సారీ, విజయవాడ సిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు కిలో కనిష్ట ధర రూ.260



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 25)

మండలంలోని వేంపాడు, పొన్నలూరు గ్రామాల నుంచి వేలం కేంద్రానికి మంగళవారం మొత్తం 366 బేళ్లు వేలం కేంద్రానికి తీసుకొని రాగా 297 బేళ్లు కొనుగోలు చేశారు. 31 బేళ్లు తిరస్కరించారు. పొగాకు కిలో గరిష్ట ధర 280 పలకగా, కనిష్ట ధర 260 పలికింది. సరాసరి ధర 275.77 పలికింది. పొగాకు కొనుగోలు ప్రక్రియలో మొత్తం 12 కంపెనీలు పాల్గొన్నాయి.

## కంది, శనగ, మినుముల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఏఓ వెంకటేష్





(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, మార్చి 25)

మండలంలోని ధర్మవరం రైతు సేవాకేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ రైతులందరూ కొనుగోలు కేంద్రాలలో కందులు, మినుములు, శనగలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న కందులు, శనగలను, మినుములను సొసైటీల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కందులకు కనీస మద్దతు ధర రూ.7,550, శనగకు కనీస మద్దతు ధర రూ.5,650, మినుముకు, కనీస మద్దతు ధర రూ.7,400 ఉందని తెలిపారు. రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు స్టీఫెన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాలలో శ్రీ సాయి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 25)





మండల కేంద్రమైన ఉలవపాడు శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు దార్ల దీక్షిత్, పాపనబోయిన బాల మురళీధర్‌లు '2025" నవోదయ ఫలితాలలో విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ మాట్లాడుతూ 2025 సంవత్సరానికి గాను 10మంది విద్యార్థులు పరీక్షలలో పాల్గొనగా, ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం నవోదయ పరీక్షలో ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీ సాయి పాఠశాల ప్రిన్సిపల్ యల్ మౌనిక అభినందనలు తెలిపారు.